ఆశించి జీవించే వ్యక్తిలో
నటన ఉంటుంది
ఆశించకుండ జీవించే
వ్యక్తిలో ఆత్మీయత ఉంటుంది.
ఇది జీవిత సత్యం

నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 83 గురువారం, డిసెంబర్ 18, 2025 , పేజీలు - 12 వెల : 2/-

## ఢిల్లీలోనే సీఎం రేవంత్
# మకాం

- అక్కడే ఉండడంతో రాజకీయంగా చర్చలు



**హైదరాబాద్,డిసెంబర్ 17 :**తెలంగాణ సీఎం రేవంత్ హస్తినలో మూడు రోజుల నుంచి మకాం వేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళడం కొత్తకాదు, పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రుల్ని కలవడమూ కొత్త కాదు.. మరి ఇప్పుడే ఎందుకు ప్రత్యేకంగా అక్కడే ఉండిపోవడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ హైదరాబాద్ టూర్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళిపోయారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఉప్పల్ స్టేడియం నుంచే నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేడు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతో ందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందు కు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మిగతా2లో...

మీ ప్రజాస్వామ్య ప్రయాణం

## అభినందనీయం

సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది

ఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 17 :** ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరఫున స్నేహపూర్వక సోదరభావ శుక్షాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ మిగతా2లో...

## 20,21 తేదీల్లో రెండ్రోజులు ఉపరాష్ట్రపతి పర్యటన

- ఏర్పాట్లను ఆరా తీసిన సిఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్,డిసెంబర్ 17 :** భారత ఉప రాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ హైదరాబాద్ లో ఈనెల 20 ,21 తేదీల్లో పర్యటించనున్నారు. డిసెంబర్ 20 వ తేదీన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకొని అక్కడ నుండి నేరుగా రామోజీ ఫిలిం సిటీ కి వెళ్తారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌ల మిగతా2లో...

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

- ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటీ సిఎం



2లో



## మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం అందజేత

- శ్రీచరణికి రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేసిన మంత్రి నారా లోకేష్

**అమరావతి,డిసెంబర్ 17 :** మహిళల వన్డే ప్రపంచ కప్ లో అద్భుత ప్రదర్శన చేసిన రాష్ట్రానికి చెందిన మహిళా క్రికెటర్ శ్రీచరణికి కూటమి ప్రభుత్వం రూ. 2.5 కోట్ల నగదు ప్రోత్సహకాన్ని అందజేసింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణిని కలిసిన విద్య, మిగతా2లో...

## స్పీకర్ ప్రసాద్ కుమార్
# పంచతంత్రం




● ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు ● తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే ● అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు

**హైదరాబాద్,డిసెంబర్ 17 :** ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మంది కి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడి యం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన మిగతా2లో...

## ముగిసిన పంచాయితీ సమరం

- మూడు విడతల్లో ఎన్నికలు పూర్తి
- మూడో విడతలోనూ కాంగ్రెస్ ఆధిక్యం
- బలమైన ప్రతిపక్షంగా పోటీ ఇచ్చిన బిఆర్ఎస్
- 22న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణం
- పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగించిన ఇసి




**హైదరాబాద్,డిసెంబర్ 17 :** తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతు దారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమ కొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, మిగతా2లో...



## జర్మనీలో రాహుల్ పర్యటన

మ్యూనిచ్‌లో బిండబ్ల్యూ ప్లాంట్ సందర్శన

తయారీరంగం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచన

**బెర్లిన,డిసెంబర్ 17 :** జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగు తోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. మిగతా2లో...

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు

గ్రామపాలన పడకేయడంతో ఓటుతో సమాధానం

తూప్రాన్ మండల సర్పంచ్‌లతో హరీష్ రావు



**సిద్దిపేట,డిసెంబర్ 17 :** గ్రామ పంచాయతీ ఎన్ని కల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభి వృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం మిగతా2లో...

# ఢిల్లీలోనే సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృథ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు.

ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటి సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు. ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

# స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

(మొదటి పేజీ తరువాయి)

విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గరువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు. పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

# ముగిసిన పంచాయితీ సమరం

(మొదటి పేజీ తరువాయి)

నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564, భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలుపొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు పంచాయితీల్లో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7నుంచి 1 గంటవరకు పోలింగ్ జరగగా, 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలు పెట్టారు. పలు గ్రామాల్లో ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది. మూడు దశలతో పంచాయితీ సమరం ముగిసింది. గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 22న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేస్తారు. దీంతో గ్రామాల్లో పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. గడువు ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. మధ్యాహ్నం 1 గంటల వరకు 80.78శాతం పోలింగ్ నమోదయ్యింది. సర్పంచ్ ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించిన వెంటనే, తదుపరి పక్రియగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్ ఫలితం తేలిన తర్వాత, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేసారు. మెజారిటీ గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.

# జర్మనీలో రాహుల్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సీరిస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తయారీ రంగంపై దృష్టి పెట్టాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసి ఆయన.. కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉందన్నారు. తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటిందని అభివర్ణించారు. కానీ విచారం ఏమింటే.. భారత్‌లో మాత్రం ఈ తయారీ రంగం అనేది తగ్గిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలంటే.. మనం మరిన్ని ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు. పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు. ాహుల్ చేస్తున్న ఈ పర్యటనపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఒక వైపు పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతుండగా.. ఆయన విదేశాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించింది. దేనికి ప్రాధాన్యత ఇవ్వల్లో రాహుల్‌కు తెలియదని ఆ పార్టీ అభిప్రాయపడింది. అంతేకాదు.. లీడర్ ఆఫ్ పర్యటన్, లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అని వ్యాఖ్యానించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఆయన పర్యటనపై బీజేపీ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించింది. బీజేపీ విమర్శలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ కాస్తా ఘాటుగా స్పందించారు. అయితే 2005లో అప్పటి యూపీయే ప్రభుత్వం.. జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. దీనికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెట్టింది. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పేరును మార్చేసింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ చరిత్ర నుంచి గాంధీ, నెహ్రూల పాత్ర చెరిపిసే కుట్ర జరుగుతుందంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఇక పార్లమెంట్ శీతకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియను న్నాయి. ఈ సమావేశాల చివరి మూడు రోజులు సభ్యులంతా సభకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆ పార్టీ విప్ జారీ చేసింది. మరి ఆ జాబితాలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేరు లేక పోవడం గమనార్హం.

# ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

## టోల్ ప్లాజాలు మూసేయాలని ఆదేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 17 :**దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నరకయాతన పడుతున్నారు. బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. నగర వాసులు ఆందోళనలు చేపడుతున్నారు. ఇంకోవైపు పార్లమెంట్ వేదికగా విపక్ష నాయకులు కూడా పోరాటం చేస్తున్నారు. అయినా కూడా సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. తాజాగా ఈ వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా సీరియస్ అయింది. కాలుష్యాన్ని నియంత్రించడానికి అధికారులు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు పూర్తిగా విఫలమయ్యాయంటూ మందలించింది. టోల్ ప్లాజాల



దగ్గర ట్రాఫిక్ రద్దీ, పెరుగుతున్న వాయు కాలుష్యానికి తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలుగా పేర్కొంది. తక్షణమే టోల్ ప్లాజాలను మూసేయాలని ఆదేశించింది. తాత్కాలిక నష్టాలను పౌర సంస్థతో భర్తీ చేసుకోవచ్చని సూచించింది. కాలుష్య నియంత్రణ కోసం తాత్కాలిక లేదా స్వల్ప కాలిక చర్యలు కాకుండా దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం, ఆన్‌లైన్ తరగతులను అనుమతించడంపై సవాళ్లు సహా పిల్లలపై కాలుష్యం ప్రభావంపై దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఇటువంటి చర్యలు తాత్కాలిక ఉపశమనం కల్పించడానికి ఉద్దేశించిన మధ్యంతర విధాన నిర్ణయాలు అని పేర్కొంది.

# హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

**హైదరాబాద్,డిసెంబర్ 17 :** శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

# మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి)

గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం.ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

# మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం అందజేత

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్వయంగా ఆమెకు చెక్ ను అందజేశారు. కడప జిల్లాకు చెందిన శ్రీచరణి అంతర్జాతీయ క్రికెట్ లో రాణిస్తున్నారు. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించింది. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని కేటాయించింది. డిగ్రీ పూర్తయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగాన్ని కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఎన్ఆర్ కాలేజీకి నాగార్జున 2కోట్ల విరాళం

**విజయవాడ,డిసెంబర్ 17 :** ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున బుధవారం కృష్ణా జిల్లా గుడివాడలో ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం అక్కినేని కుటుంబం తరుపున రూ.2 కోట్లను అందజే శారు. నాగార్జున మాట్లాడుతూ మనుషులు శాశ్వతం కాదని, మనం చేసే పనులు శాశ్వతమని అన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు చదువుకోకపోయినా వేల మందికి బంగారు భవిష్యత్‌ను ఇచ్చారని పేర్కొన్నారు. 1959 సంవత్సరంలో రూ.లక్ష విరాళం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సోదరి నాగసుశీల,మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్యే వెనిగండల్ల రాము,కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ది

(మొదటి పేజీ తరువాయి)

అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

# 20,21 తేదీల్లో రెండ్రోజులు ఉపరాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడ నుండి లోక్ భవన్ లో రాత్రి బస చేస్తారు. 21 వ తేదీ ఉదయం కన్హా శాంతి వనంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకొని న్యూఢిల్లీ తిరిగి వెళ్తారు. ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

# పోలవరం నియోజకవర్గం ప్రత్యేక ఆదివాసి జిల్లాగా ప్రకటించి పూరేం సింగరాజు దొర పేరు పెట్టాలి




చర్చ : ప్రతినిధి : కుకునూరు :కుక్కునూరు బుధవారం18, మండల కేంద్రంలోఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూరం సంజీవరావు ఏలూరు జిల్లాలోని పోలవరం నియోజకవర్గం ప్రత్యేక జిల్లాగా ప్రకటించి ఈ జిల్లాకు ఆదివాసీ స్వతంత్ర సమరయోధుడు పూరేం సింగరాజు దొర పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 1874 షెడ్యూల్ డిస్ట్రిక్ట్ చట్టం ప్రకారం షెడ్యూల్ ప్రాంతాలను ప్రత్యేక స్వయం పాలిత ప్రాంతాలుగా ఉంచుట కొరకు ప్రత్యేక జిల్లాలుగా గుర్తించాలని ఆనాడే బ్రిటిష్ పాలకులు గుర్తించి ఉన్నారని. కావున ఏలూరు జిల్లా నుండి ఏజెన్సీ ప్రాంతం అయిన పోలవరం నియోజకవర్గం విభజించి ప్రత్యేక ఆదివాసి జిల్లాగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైదాన ప్రాంతంతో ఏజెన్సీ ప్రాంతం కలిసి ఉండటం వలన మైదాన ప్రాంతాల నుండి నాన్ ట్రైబల్స్ భారీగా వలసలు వచ్చి ఏజెన్సీలోని భూకబ్జాలకు పాల్పడుతున్నారని అక్రమ కట్టడాలు కడుతున్నారని అంతేకాక ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్ జనాభా పెరిగిపోతూ ఆదివాసి జనాభా తగ్గుతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ మైదాన ప్రాంత వాసులు ఇక్కడ వలసలు రావడంతోటి ఏజెన్సీ చట్టాలు అమ్ములకు నోచుకోవటం లేదని. పశ్చిమ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి చెందాలంటే పోలవరం నియోజకవర్గం ప్రకటించి, ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేస్తేనే ఆదివాసులు అభివృద్ధి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రత్యేక ఆదివాసి జిల్లా కోసం పోలవరం నియోజకవర్గ ప్రజలందరూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉద్యమంలో పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రసార కార్యదర్శి పోడియం వేణుగోపాల్, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు మండల అధ్యక్షులు సరియం ప్రసాదరావు, పైదా చిన్నబాబు,పైదా బొర్రయ్య, మడివి ,ధర్మ, కుంజ ముత్తయ్య జెడ్డి,రఘు బాబు , బీటా శివలింగయ్య,కోర్సాం నాగేశ్వరరావు, సరియం వాసు తదితరులు పాల్గొన్నారు.

# మామిడితోటలను సందర్శించిన ఉద్యాన అధికారులు







చర్చ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి:- జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలోని మామిడితోటలను జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్, ఉద్యాన అధికారి అర్చన, ఉద్యాన విస్తీరణ అధికారులు వంశీకృష్ణ, అన్వేష్ సందర్శించి, మామిడి పూత దశలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. మామిడి పూతకు ముందు తగిన యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే పూత, కాత సమయంలో చీడపీడల ఉధృతి తక్కువగా ఉండి మంచి దిగుబడి పొందవచ్చని శ్యామ్ ప్రసాద్ మామిడి రైతులకు సూచించారు. గత సంవత్సరంతో పోల్చితే జగిత్యాల జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 5 - 10 శాతం మాత్రమే మామిడి తోటలలో పూత కనిపించడం జరుగుతుందని, అక్టోబర్ మాసం వరకు వర్షపాతం నమోదు కావడం దీనికి కారణమని తెలిపారు. నవంబర్ చివరి వారం నుండి చలి తీవ్రత పెరగడం వంటి వాతావరణ మార్పుల వలన మామిడి పూమొగ్గలు ఏర్పడడంలో జాప్యం ఏర్పడిందని, పూత ఆలస్యంగా రావడం జరుగుతుందని అధికారులు రైతులకు వివరించారు. క్రమం తప్పకుండా కొమ్మ కత్తిరింపులను జూన్ - జులై మాసాలలో చేసుకున్న రైతుల తోటలలో డిసెంబర్ మాసంలో పూత రావడం జరుగుతుందని, ఆగస్టు మాసంలో తోటలు దున్ని ఎరువులు వేసిన తోటల్లో కూడా డిసెంబర్ మాసంలో పూత రావడం జరుగుతుందన్నారు. కానీ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున పూత రావడంలో జాప్యం జరుగుతుందని, సరైన యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే పూత అదిక శాతంలో రావడమే కాకుండా పురుగులు, తెగుళ్ల బారినుండి కాపాడుకోవచ్చని తెలిపారు.అధిక పూమొగ్గల కోసం పాటించవలసిన యాజమాన్య పద్ధతులు...ఇప్పటి వరకు పూమొగ్గలు అసలు కనిపించని తోటలలో, దుక్కులు దున్నని తోటలలో దున్ని నీరు అందించినచో పూమొగ్గలు ఏర్పడి విచ్చుకోవడం జరుగుతుంది. 1 లీటరు నీటికి లాండసైహాలోత్రిన్ 1 మరియు అసిపెట్ 2 గ్రాములు మరియు 12-61 3 గ్రాములు మరియు సిలికాన్ స్ప్రెడర్ 0.5 మరియు సాఫ్ 3 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకున్నట్లులుతే పూత త్వరగా వచ్చి పురుగులు మరియు తెగుళ్ల బారి నుండి తట్టుకోగలుగుతుంది.
చలి తీవ్రత పెరగడం వలన పూతకు బూడిద తెగులు ఆశించి ఫలధీకరణ చెందకుండా చేస్తుంది. పూమొగ్గలు విచ్చుకునే దశలో 1 లీటర్ నీటికి సల్ఫర్ 3 గ్రాములు, బోరాన్ 2 గ్రాములు కలపి పిచికారి చేయాలి.గత 3 సంవత్సరాల నుండి జగిత్యాల జిల్లాలో మామిడి తోటలలో పూత, పిందె దశలో తేనె మంచు పురుగు, తామర పురుగులు ఆశించి విపరితమైన నష్టాన్ని కలిగిస్తున్నాయి. రైతులు ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టి పురుగు మందులు, సూక్ష్మ పోషక మందులు పిచికారి చేసుకున్నట్లయితే ఆశించిన ఫలితాన్ని పొందవచ్చని జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు.సస్యరక్షణ కోసం సంబందిత ఉద్యాన అదికారులను సంప్రదించి సరైన సమయంలో యాజమాన్య పద్ధతులు పాటించడం వలన అనగా పూత కంటే ముందు, పూత దశలో, పిందె దశలో, కాయ దశలో మరియు కోత సమయంలో మందుల పిచికారి, ఎరువులు వేయడం వంటి పద్ధతులు పాటీంచినట్లయితే మామిడి తోటలలో అదిక దిగుబడి సాధించవచ్చు.

# ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ పార్టీదే..

- ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నాం..
- అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ విజయానికి సోపానాలు..
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..





చర్చ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి:- పెద్దపల్లి నియోజకవర్గంలో బుధవారం నిర్వహించిన మూడోవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని తన స్వగ్రామం అయిన శివపల్లి గ్రామంలో ఎమ్మెల్యే విజయరమణ రావు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణా రావు మీడియాతో మాట్లాడారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు విడుతలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారని, మూడవ విడత ఎన్నికలలో 91 గ్రామపంచాయతీలకు ఆరు గ్రామాలు ఏకగ్రీవం కాగా 85 గ్రామాలకు, 610 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. మూడవ విడత ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభం కాగా, ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేసేందుకు బారులు తీరుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో రెండు విడతల ఎన్నికలు పూర్తయి, మూడో విడత జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దూసుకుపోతుందన్నారు.రెండు సంవత్సరాల కాలంలో 10 సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచామని, మరో మూడు సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు పరుస్తామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని మరో మూడు సంవత్సరాల కాలంలో గ్రామాలలో అభివృద్ధి జరిగేందుకు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి పరిచి రానున్న మూడు సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామన్నారు. ఓటు హక్కు అనేది అందరి బాధ్యత అని, ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రోన్ ద్వారా తక్కువ ఖర్చుతో లాభదాయక వరి సాగు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోన్ ద్వారా విత్తనాలు మందులు పిచికారి చేయడంతో లాభదాయకమైన వరి సాగు చేయవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామంలో డ్రోన్ సాంకేతికత ద్వారా నేరుగా వరి విత్తనాలు వెదజల్లే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డ్రోన్ ద్వారా వరి విత్తనాల వెదజల్లే ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటే తక్కువ ఖర్చుతో లాభదాయకంగా వరి సాగు చేయవచ్చని తెలిపారు. డ్రోన్ ద్వారా వరి విత్తనాలను నేరుగా వెదజల్లడం, అలాగే గడ్డి మందులు మరియు పురుగుమందులను పిచికారీ చేయడం ద్వారా కూలీ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా సమయం ఆదా కావడంతో పాటు పంట స్థాపన సమానంగా జరిగి మంచి దిగుబడులు సాధించవచ్చని ఆయన అన్నారు. రైతులు ఈ విధమైన ఆధునిక పద్ధతులను స్వీకరించి వ్యవసాయంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ మాట్లాడుతూ, డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే విధానంలో సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే తక్కువ విత్తనాలు సరిపోతాయని, దీంతో విత్తన వ్యయం తగ్గుతుందని వివరించారు. ఈ విధానం ద్వారా సాగు ఖర్చులు కూడా గణనీయంగా తగ్గడంతో పాటు రైతులకు అధిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు డ్రోన్ ద్వారా వరి విత్తనాలు వెదజల్లే ప్రత్యక్ష ప్రదర్శనను వీక్షించి, ఈ ఆధునిక సాంకేతికత ప్రయోజనాలపై అవగాహన పొందారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రోన్ వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం రైతుల్లో ఆధునిక సాంకేతికతపై నమ్మకాన్ని పెంచి, తక్కువ ఖర్చుతో లాభదాయకమైన వరి సాగుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి. శివ, ఏడిఏ తాతారావు, శంకర్, సోంపల్లి గ్రామానికి చెందిన అధికారులు, సిబ్బంది మరియు సుమారు 80 మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# కమ్మేసినపొగ మంచు

- చలి తీవ్రత పెరిగింది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..
- బుధవారం ఉదయం ఏడు గంటలకు చలి తీవ్రత మైనస్ 16 డిగ్రీలు ప్రభావం చూపుతుంది..
- పొగ మంచు చలి పంజా విసురుతుంది..



చర్చ : ప్రతినిధి : కుకునూరు :కుక్కునూరుఏజెన్సీ పల్లె ప్రాంతంలో చలి మంచు తీవ్రంగా పంజా విసురు తుంది.వ్యవసాయ రైతు కూలీలు పలు వ్యాపారవేత్తలు ఉదయం చలి తీవ్రతకు వణికి పోతున్నారు.. ఏజెన్సీ కుక్కునూరు మండలంలో బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి చలి మంచు తీవ్రంగా అలుముకుంది. ఏజెన్సీ కుకునూరు ప్రాంతం చుట్టూ ఎత్తైన పర్వతాలు అటవీ ప్రాంతముగా ఉండటంతో తీవ్ర మంచు కురుస్తుంది. బుధవారం ఉదయం ఏడు గంటలకు చీకటి తొలగిన, పొగ మంచు వీడలేదు.చలి ఘనంగా పెరిగి వనికిస్తుంది ఊపిరితిత్తులు గుండె శ్వాసకోశ వ్యాధులు ఉన్న దీర్ఘకాలిక సమస్యలతో ఉన్నవారు ఉదయం ఆరు బయటకు రాకు ండా ఉంటేనే ఆరోగ్యం కాపాడుకోగలరు. చిన్నపిల్లలు వృద్ధులు వెచ్చని దుస్తులు ధరిస్తే చలి తీవ్రత నుంచి కాపాడబడతారు. చలి తీవ్రత పెరిగింది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. దీర్ఘకా లిక సమస్యలతో ఉన్న వృద్ధులు పిల్లలు జాగ్రత్తలు వహిస్తే చలి మంచు తీవ్రత నుంచి ఆరోగ్యం కాపాడుకోవచ్చు.

## మూడో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ పరిస్థితులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు.జిల్లాలో పంచాయితీ ఎన్నికల మూడో విడత పోలింగ్ లో భాగంగా జూలూరుపాడు మండలం పాపకొల్లు, సుజాతనగర్ మండలం సర్వారం,లక్మిదేవిపల్లి మండలం చాతకొండ,టేకులపల్లి,దాసుతండా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులలో ఉన్న పోలింగ్ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులంతా అప్రమత్తతో పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని అన్నారు.ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారులంతా బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు

## కరిష బాబు పార్థివ దేహానికి నివాళులర్పించిన: బొర్రా రాజశేఖర్



చర్చ: వైరా డిసెంబర్ 17 :వైరా మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డు ఇందిర నగర్ కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన కరిష బాబు (46) పార్థివ దేహానికి బొర్రా రాజశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో మోదుగు లక్ష్మయ్య, కాకటి ఏసు,కరిష రమేష్, పమ్మి అర్జున్,కొమ్ము నాగే శ్వరావు, కుక్కల నాగభూషణం,కార్లకంటి నాగయ్య, కాకటి నరసింహారావు, పమ్మి సురేష్,కరిష రాజు, పమ్మి దాసు, పాల్గొన్నారు

## పాసంగులపాటి రవి నీ పరామర్శించిన వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు



చర్చ: వైరా డిసెంబర్ 17 :ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న లాలాపురం 19వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాసంగలపాటి లక్ష్మీ నరసమ్మ మనవడు, పాసంగులపాటి రవి ని వైరా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు పరామర్శించారు,వీరితో పమ్మీ అ శోక్, నారపనేనిపల్లి సర్పంచ్ లేళ్ళ చంద్రశేఖర్ రెడ్డి, తెల్లూరి వీరయ్య, సీతారాములు, పాల్గొన్నారు..

## ఎన్నికల విధుల్లో మానవత్వం చాటిన పోలీసులు

- ఓటు వేసేందుకు వచ్చిన వృద్దులు, వికలాంగులకు సహాయం..
- మానవత్వం చాటిన పోలీసులకు అధికారుల ప్రశంసలు...





చర్చ,రామగుండం:రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోలీసులు మానవత్వం చాటారు. పోలింగ్ కేంద్రాలకు ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధులు,వికలాంగులకు సహాయం చేసి ఓటు వేసేందుకు సహకరించారు. అందుగులపేట స్కూల్ లో ఏ ఎస్ ఐ మల్లేష్, తుర్కపల్లి గ్రామం లో జె విశ్వనాథ్,కోటపల్లి మండలం సిర్స గ్రామంలో లో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ నీతిన్ లు పోలింగ్ బూత్ వరకు తీసుకెళ్లి వృద్ధులు ,వికలాంగులు ఓటు వేసేందుకు సహాయపడ్డారు. ఖాకీల మానవీతను స్థానిక ప్రజలు అభినందించారు. డ్యూటీతో పాటు మానవత్వాన్ని చాటిన పలువురు పోలీస్ సిబ్బందిని అదికారులు ప్రశంసించారు.

## ఏఐటీయుసి పోరాట ఫలితమే కార్మికులకు వేతనాలు





**చర్చ, సత్తుపల్లి:** ఏఐటీయుసి పోరాట ఫలితమే కల్లూరు మున్సిపాలిటీ ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు అందాయని ఏఐటీయుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు తెలియజేశారు. బుధవారం మున్సిపాలిటీ కమిషనర్ రెండు నెలల వేతనాలు చెక్కును సమైక్య ద్వారా అందించేందుకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేము రాంబాబు నాయకులు మాట్లాడుతూ ఆరు నెలల నుంచి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న సమయంలో పలుదపాలుగా ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయడంతో అధికార యంత్రాంగం స్పందించిందన్నారు. ఆరు నెలల పాటు వేతనాలు లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయంపై స్పందించిన కమిషనర్ వేతనాలు అందజేశారని తెలియజేశారు. ఈ సందర్భంగా అనునిత్యం కార్మికులకు వెన్నంటి ఉన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్, మేనేజర్ మద్దిశెట్టి నాగేశ్వరరావు , పట్టణ ప్రణాళిక అధికారి భాస్కర్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు దామాల దయాకర్, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కల్లూరు మున్సిపాలిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓడల కృష్ణమూర్తి,సయ్యద్ వజీర్ మియాలి, సహాయ కార్యదర్శులు చింతపల్లి శీను, సుధాకర్, యశోద, ఉపాధ్యక్షులు నల్లగట్ల చిన్నా , వేము చార్లెస్, మోదుగు సీతమ్మ, లక్కినేని ప్రవీణ్ ,అంజలి , కోశాధికారి కంభంపాటి ప్రకాష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ జినుగు మణిరాజ్, సభ్యులు జగదీష్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహ శోభ పోటీ క్వాటర్ల పరిశీలన..



**చర్చ,గోదావరిఖని:** సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్జీ ఏరియాలో గృహ శోభ పోటీలకు దరఖాస్తు చేసుకున్న వారి క్వార్టర్స్ ను బుధవారం గృహ శోభ కమిటీ బృందం సభ్యులు సందర్శించారు. ఇంటి ఆవరణ లోని పరిసరాలు, అందమైన పూల మొక్కలు, పచ్చని లోగిలిని పరిగణలోకి తీసుకొని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికయిన గృహాలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలో బహుమతుల ప్రదానోత్సవం చేయనున్నట్లు కమిటి సభ్యులు డిజియం ఎన్విరాన్మెంట్ వేణు, డిజియం ఫారెస్ట్ కర్ణ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు పేర్కొన్నారు.

## ఏలూరు జిల్లా అధ్యక్షులను కలిసిన కుకునూరు మండలం టిడిపి నాయకులు





**చర్చ : ప్రతినిధి : కుక్కునూరు :** ఏలూరు జిల్లా టిడిపి నూతన అధ్యక్షులుగా నియమితులైన ఏలూరు జిల్లా శాసనసభ్యులు రాధ కృష్ణయ్య (చంటి) కు కుక్కునూరు మండల తెలుగుదేశం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులను కలిసిన వారిలోఆంధ్రప్రదేశ్ ఎస్టి ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసరావు, కుకునూరు మండల టిడిపి అధ్యక్షులు మొలిశెట్టి నాగేశ్వరరావు. కుక్కునూరు మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ పిచ్చుక రాజు. టిడిపి సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ. సీనియర్ నాయకులుసుంచు సత్యనారాయణ. కరేటి అప్పారావు. తదితరులు టిడిపి నాయకులు జిల్లా అధ్యక్షుడిని కలిసి పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన చింతపూల



**చర్చ:- హుస్నాబాద్:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్,వార్డ్ సభ్యులను హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించి,సత్కరించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో కొత్త మండలాల ఏర్పాటు జరిగితే ఇందుర్తి గ్రామాన్ని మండల కేంద్రం చేస్తామని,చిగురు మామిడి నుండి కొహెడ వెళ్తున్న మార్గంలో బ్రిడ్జి పూర్తి చేస్తామని,గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ఇందుర్తి గ్రామ అభివృద్ధి కోసం ఐక్యంగా కృషి చేయాలని సర్పంచ్,వార్డు సభ్యులకు సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్.

# సింగరేణికి అన్యాయం చేయాలని చూస్తే సహించబోం

- అదాని, మెగా, ఏఏంఆర్, కంపెనీలకు ఇస్తే అడుగుపెట్టనివ్వం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసీ అధ్యక్ష, కార్య దర్శులు,వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజకుమార్ స్పష్టం
- శేషగిరిభవన్ లో గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ప్రెస్ మీట్





**చర్చ,సింగరేణి,కొత్తగూడెం :** ప్రభుత్వం చేపడుతున్న బొగ్గు బ్లాక్ వేలంలో సింగరేణి బొగ్గు పరిశ్రమకు అన్యాయం చేయాలని చూస్తే సహించేదిలేదని, సింగరేణి బొగ్గు పరిశ్రమను పరిరక్షించు కుంటామని ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శి సింగోణి గుర్తింపు సంఘం నేతలు వాసిరెడ్డి సీతారా మయ్య,కొరిమి రాజకుమార్,తెలిపారు. బుధవారం కొత్తగూడెం శేషగిరి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజకుమార్ మాట్లాడుతూ మణుగూరు, పీకే ఓపెన్ కాస్ట్ డిప్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టుల సంబంధించి సింగరేణి బొగ్గు పరిశ్రమకే అవకాశం ఇవ్వాలని వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజకుమార్,డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల తవ్వకాల పొడిగింపుకు సంబంధించి సింగరేణి పరిశ్రమకు మాత్రమే అవకాశం ఇచ్చి తీరాలని, లేదంటే అడ్డుకుంటామని హెచ్చరించారు. సింగరేణి సంస్థ కాకుండా అదని మెగా కృష్ణారెడ్డి,ఏఎంఆర్ లాంటి ప్రైవేటు కంపెనీలకు బొగ్గు బ్లాక్లను ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల తవ్వకాల పొడిగింపులను అప్పగిస్తే ఆ సంస్థలను అడుగుపెట్టనివ్వమని సీతారామయ్య, రాజకుమార్,తేల్చి చెప్పారు. తెలంగాణ ఉద్యమ తరహాలు సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మణుగూరు పీకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులను సింగరేణికి అప్పగించకపోతే యావత్తు సింగరేణి పరిశ్రమకే నష్టం జరిగే పరిస్థితి తలెత్తుతుందన్నారు. కంపెనీ మనుగడే ప్రశ్నార్థకమే పరిస్థితి ఎదురవుతుందని చెప్పారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంతో పోల్చుకుంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందన్నారు. అలాగే డీఎంఎఫ్, సింగరేణి సిఎస్ఆర్ నిధులు స్థానిక ప్రాంతాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు.

సింగరేణి బొగ్గు పరిశ్రమను పరిరక్షించుకోవడం కోసం, బొగ్గు బ్లాక్లను సాధించుకోవడం కోసం పరిరక్షణ సమితి పేరిట అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజా,కార్మికసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని స్పష్టం చేశారు. బొగ్గు పరిశ్రమను కాపాడుకునేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శులు మల్లికార్జునరావు,ం ాంగోపాల్,ం మణమూర్తి, ఎఐటియుసి నాయకులు వీరస్వామి,( కిస్టోఫర్, ఎర్రగని కృష్ణయ్యా,సందబో యన శ్రీనివాస్, హుమాయూన్,రాములు,బండారి మల్లయ్య, మండల రాజేశ్వర రావు,లక్ష్మీనారాయణ, నరేష్,చంద్రయ్యా తాటిదారులు పాల్గొన్నారు.

# పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగుల రాజ్యాంగబద్ధమైన హక్కు

- పెన్షనర్లకు జాగ్రత్తే భద్రత
- జాతీయ పెన్షనర్స్ డే
- 800 మందితో ఘనంగా పెన్షనర్లతో కరీంనగర్‌లో వేడుకలు







**చర్చ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి:-** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్ దేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా టీపీసీఏ అసోసియేషన్ అధ్యక్షులు పెండ్యాల కేశవ రెడ్డి, ఎలదాసరి లింగయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేష్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో కీర్తిశేషులు నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ అనేది భిక్ష కాదని, ఎవరి దయాదాక్షిణ్యం కాదని, 30%-%35 సంవత్సరాలు ప్రజాసేవ చేసిన ఉద్యోగికి వృద్ధాప్యంలో సామాజిక, ఆర్థిక భద్రత కల్పించే హక్కు అని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసిందని తెలిపారు. పెన్షన్ వ్యవస్థను పునరుద్ధరింపజేసిన నకారా న్యాయ పోరాటానికి జిల్లా పెన్షనర్ల సంఘం మరియు తెలంగాణ ఎన్జీవోల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. నేటి కల్తీ యుగంలో పెన్షనర్లు ఆర్థిక లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు సమిష్టి పోరాటం అవసరమని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తమ వద్దకు సీనియర్ సిటిజన్లకు సంబంధించిన అనేక కుటుంబ, ఆర్థిక సమస్యలు, మోసాలకు సంబంధించిన కేసులు వస్తున్నాయని, పెన్షనర్లు ఎవరినీ అతిగా నమ్మకుండా జాగ్రత్తగా ఉండాలని ముఖ్య అతిథులుగా హాజరైన అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేష్ కుమార్ పెన్షనర్లకుసూచించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నరసయ్య, జిల్లా కార్యదర్శి సంగెం లక్షణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపెల్లి కాళీచరణ్, తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఏ.ఎం. హమీద్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుద్దాల రాజయ్య గౌడ్, రాష్ట్ర, పట్టణ నాయకులు, తదితర ఉద్యోగ సంఘాల నాయకులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దాదాపు 800 మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో 80 మంది సీనియర్ సిటిజన్లను శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు. పెన్షనర్లకు భోజన సదుపాయాలు, ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి ఘనంగా గౌరవించినందుకు టీఎన్జీవోల సంఘానికి పెన్షనర్ల సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతంగా పూర్తి అయిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

- పటిష్టమైన బందోబస్తు మధ్య కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియ



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనల మేరకు జిల్లాలో నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగా చేపట్టిన విస్తృత ఏర్పాట్లు, భద్రతా చర్యల కారణంగా పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడో విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని అల్లపల్లి, గుండాల, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి, సుజాతానగర్, టేకులపల్లి, యెల్లందు మండలాలలో పోలింగ్ నిర్వహించబడింది. జిల్లాలో మొత్తం 1,75,074 మంది ఓటర్లు నమోదు కాగా, పోలింగ్ ముగిసే సమయానికి 1,48,230 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో జిల్లాలో మొత్తం 84.67 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ప్రారంభమైన ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారని తెలిపారు. ఉదయం 9.00 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 37,231 ఓట్లు పోలవగా ఇది 21.27 శాతం పోలింగ్‌గా నమోదైందని, ఉదయం 11.00 గంటల వరకు 1,09,155 ఓట్లు పోలై 62.35 శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు మొత్తం 1,41,176 ఓట్లు పోలై 80.64 శాతం పోలింగ్ నమోదు కాగా, క్లోజ్ ఆఫ్ పోలింగ్ సమయానికి మొత్తం 1,48,230 ఓట్లు పోలై 84.67 శాతం పోలింగ్‌తో ఎన్నికలు ముగిశాయని కలెక్టర్ వివరించారు. మండలాల వారీగా పోలింగ్ శాతం పరిశీలిస్తే అల్లపల్లి మండలంలో 88.09 శాతం, గుండాల మండలంలో 86.25 శాతం, జూలూరుపాడు మండలంలో 88.71 శాతం, లక్ష్మీదేవిపల్లి మండలంలో 80.86 శాతం, సుజాతానగర్ మండలంలో 89.32 శాతం, టేకులపల్లి మండలంలో 86.47 శాతం, యెల్లందు మండలంలో 80.65 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సామగ్రి మరియు బ్యాలెట్ పేపర్లను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్యగా సంబంధిత కౌంటింగ్ కేంద్రాలకు తరలించామని, ప్రస్తుతం కౌంటింగ్ ప్రక్రియ పోలీసు శాఖ, ఎన్నికల అధికారుల సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు మధ్య సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఉపయోగించిన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పేపర్లు, సంబంధిత రికార్డులు అన్నింటినీ నిబంధనల ప్రకారం సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.

# నరసింహసాగర్ (మల్లూరు వాగు ప్రాజెక్టు) తూము మరమ్మత్తులు విజయ వంతం

- మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు







**చర్చ ములుగు జిల్లా బ్యూరో డిసెంబర్ 17 (మంగపేట) :** మల్లూరు వాగు ప్రాజెక్టు (కుడి కాలువ తూము) లో తలెత్తిన సమస్యను పరిష్కరించేందుకు స్థానిక మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక చొరవ మేరకు విశాఖపట్నం నుండి వచ్చిన నలుగురి బృందం తో గ్రామస్తుల సహకారంతో నిర్విరామంగా పని 3 రోజుల నుండి సాగింది, ప్రాజెక్టు వద్ద తలెత్తిన సమస్య అవుట్ ఫుట్ కు వెళ్లే మార్గంలో షట్టర్ గైడ్ ఊడి పడడంతో ఆ మార్గం గుండా వెళ్లవలసిన నీరు పూర్తిగా ఆగిపోయింది. ఆ షెటర్ను తీస్తే అటువైపు ప్రవహించే నీరు యధావిధిగా రైతుల పంట పొలాలకు నిర్విరామంగా వెళుతుంది. అందుకుగాను ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చొరవ చూపి ప్రాజెక్టు వద్దే ఉంటూ యుద్ధ ప్రాతిపదికన చేసిన మరమ్మత్తు విజయవంతం అయింది . స్థానిక ఏ ఈ వలీమ్ మహమ్మద్ ఎప్పటికప్పుడు తగు సూచనలు చేస్తూ డ్రైవింగ్ టీం తో కలిసి పనిచేశారు. ఆక్సిజన్ ట్యాంకులతో డ్యాము లోపలికి వెళ్లి షెటరును వెల్డింగ్ చేసి అండర్ వాటర్ లో కటింగ్ చేసి షట్టర్ ను యధావిధిగా నిర్మించారు. తలెత్తిన సమస్యను మూడు రోజులు అండర్ వాటర్ లో కష్టపడి రిపేరు చేశామని ఏఈ వలి మహమ్మద్ మరియు డైవింగ్ (ఎంకె అండర్ వాటర్ సర్వీస్) బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూజరి సమ్మయ్య, మల్లూరు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రం గారి సురేష్, ఈదుపుగంటి దేవేందర్ ఎక్స్ సర్పంచ్ ఎట్టి పాపారావు, పి ఎ సి ఎస్ చైర్మన్ కాడబోయిన నరేందర్. కొప్పుల మాణిక్యం, ఈర్ల సంతోష్, మైనేని భాను, కుదురుపాక శ్రీను, కాటబోయిన నరసింహారావు, మల్కం సారయ్య గడ్డి ఎల్లయ్య అన్నాల నరసింహారావు, బండి రాములు, ముద్దంగుల రాజు, ఎండి జావిద్, ఎంబటి నవీన్, జొన్న సంపత్ రెడ్డి, మంద కుమార్, ఛాతాల వలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రటరీగా డాక్టర్ బి.ఎస్. రావు గారు నియమితులైన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు



చర్చ : కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:డాక్టర్ బి.ఎస్. రావు గారు ఇప్పటివరకు సమాజానికి అందించిన సేవలు నిజంగా ప్రశంసనీయం. హాస్పిటల్‌లో చికిత్స పొందిన ప్రతి పేషంట్ డిశ్చార్జ్ సమయంలో మామిడి మొక్కను అందజేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతూ, ఆరోగ్యం%–%ప్రకృతి మధ్య అనుబంధాన్ని చాటారు. అంతేకాకుండా మారుమూల

గ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి కోసం వాలీబాల్ టోర్నమెంట్లు నిర్వహిస్తూ, క్రికెట్‌ను ప్రోత్సహిస్తూ యువతను సరైన దిశలో నడిపిస్తున్నారు. పేదలు, అవసరమైన వారికి ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా సహాయం చేస్తూ, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.

ఆయన చేసిన ఈ సత్కార్యాల ఫలితంగానే ఈ సెక్రటరీ పదవి ఆయనకు లభించిందని మేము విశ్వసిస్తున్నాం. ఈ నియామకంతో డాక్టర్ బి.ఎస్. రావు గారి అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ ఎంతో ఆనందంగా ఉన్నారని తెలియజేస్తూ,

భవిష్యత్తులో మరిన్ని సేవా

కార్యక్రమాలు చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాం.

# కిష్టారం గ్రామ సర్పంచ్ గా నరుకుళ్ళ రాజేశ్వరి ఘనవిజయం

- మండలంలోని భారీ మెజారిటీగా రికార్డ్
- గ్రామంలో వెల్లివిరిసిన ఆనందోత్సవాలు








చర్చ, సత్తుపల్లి:అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ మూడవ విడత పంచాయతీ ఎన్నికలలో కిష్టారం గ్రామ సర్పంచ్ గా నరుకుళ్ళ రాజేశ్వరి 1383 అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికలలో గ్రామస్తులు పూర్తి అవగాహనతో రాజేశ్వరి ఎన్నికల గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించారు. రాజేశ్వరి సాధించిన ఓట్ల మెజారిటీ మండలంలోని ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది, గతంలో జరిగిన పంచాయితీ ఎన్నికల మెజారిటీలతో పోలిస్తే రాజేశ్వరిని వరించిన మెజారిటీ రికార్డు స్థాయి మెజారిటీగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజేశ్వరికి ప్రత్యర్థులుగా నిలబడిన అభ్యర్థులకు గౌరవప్రదమైన ఓట్లు రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. కిష్టారం గ్రామ సర్పంచ్ రాజేశ్వరి గెలుపును పురస్కరించుకొని గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి, అప్పారావు మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గెలుపుతో విశ్రమించకుండా గ్రామస్తులు తనపై ఉంచిన బాధ్యతను భక్తిశ్రద్ధలతో నెరవేరుస్తానని, గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ విజయోత్సవంలో గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, రావి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ ములకలపాటి విష్ణువర్ధన్, మాజీ ఉపసర్పంచ్ కొలపనేని ధనంజయ్, కాంగ్రెస్ యువ నాయకులు నరుకుళ్ళ రవి, గుద్లూరి రవి, మాజీ సర్పంచ్ రేణుక ఈశ్వర్, భద్రం, మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీను, వార్డు మెంబర్లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న టిప్పర్

- తప్పిన పెను ప్రమాదం
- స్వల్ప గాయాలతో బయటపడ్డ డ్రైవర్, క్లీనర్





చర్చ,కొత్తగూడెం క్రైమ్:టిప్పర్ వాహనం విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటన రామవరం బేతానియా చర్చి వద్ద చోటుచేసుకుంది. టేకులపల్లి నుంచి రుద్రంపూర్ వైపునకు వస్తున్న టిప్పర్ వాహనం మరో ఏచర్ వాహనాన్ని తప్పించబోయి హై టెన్షన్ విద్యుత్ సరఫరా చేసే స్తంభాన్ని ఢీకొట్టింది. విద్యుత్ స్తంభాన్ని ఢీకొనే సమయంలో వాహనంలో డ్రైవర్ తో పాటు క్లీనర్ కూడా ఉన్నాడు. వాహనం పూర్తిగా అదుపుతప్పి వెళ్లి విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొంది. డ్రైవర్ క్లీనర్ ఇద్దరు ముందు క్యాబిన్లో చిక్కుకుపోయారు. ఘటన జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో హై టెన్షన్ విద్యుత్ వైర్ల నుంచి ఎలాంటి విద్యుత్ సరఫరా జరగకపోవడంతో డ్రైవర్ ఎర్రయ్య క్లీనర్ స్వామిలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘటన జరిగిన వెంటనే స్థానికులు టూ టౌన్ పోలీసులకు, 108 అంబులెన్స్ కు, సింగరేణి రెస్క్యూ టీంకు సమాచారం అందించారు. సింగరేణి రెస్క్యూ టీం తమ వద్ద ఉన్న గ్యాస్ కట్టర్లతో టిప్పర్ వాహనం ముందు భాగాన్ని తొలగించి డ్రైవర్ను క్లీనర్ను కాపాడగలిగారు.

# ఓటర్లను ఆకట్టుకునేలా గ్రీన్ పోలింగ్ కేంద్రాలు

- పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి,ఏసిపి మడత రమేష్





చర్చ, పెద్దపల్లి:ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు అధికారులు పోలింగ్ కేంద్రాల వినూత్న ఏర్పాటు చేశారు .ఓదెల మండలంలోని, కొలనూరు,మడక పోలింగ్ కేంద్రంలో పచ్చని పర్యావరణ వాతావరణం ఏర్పరచి గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రం వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు . కొబ్బరి తోరణాలు, పూల అలంకరణ,పచ్చని మొక్కలు ,ప్లాస్టిక్ రహిత సామాగ్రి,పర్యావరణ హిత అలంకరణ,సెల్ఫీ పాయింట్లు, ఆహ్లాదకరమైన మధురానుభూతిని ఓటర్లకు కల్పించే విదంగా ఏర్పాటు చేశారు .గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి ,ఏసిపి మడత రమేష్ సందర్శించారు . పచ్చని తోరణాలతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా డిసిపి రామ్ రెడ్డి మాట్లాడుతూ తుది విడత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్, తదితరులు ఉన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన నూతన సర్పంచులు

- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగిలేటి





ఖమ్మం :తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బుధవారం ఖమ్మంలో క్యాంపు కార్యాలయం నందు వైరా మండలంలో నూతనంగా ఎంపికైన సర్పంచులు తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్ తో కలిసి మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు .ఈ కార్యక్రమంలో తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు ,విపాలమడక సర్పంచ్ మేడ హేమ చక్రపాణి సంపత్ ,కోష్టాల సర్పంచ్ మంచాల విజయలక్ష్మి, స్టేజి పినపాక సర్పంచ్ తన్నీరు కృష్ణారావు, ముసలమడుగు సర్పంచ్ తరడకమాల నాగార్జున్, కొండకుడిమ సర్పంచ్ జెర్రిపోతుల వినోద్ కుమార్ ,ఖానాపురం సర్పంచ్ భూక్య బాలాజీ ,వల్లపురం సర్పంచ్ మన్నెం హనుమంతరావు, పాలడుగు సర్పంచ్ గద్దల నరసింహారావు , లింగన్నపాలెం సర్పంచ్ చెంగాల పరశురాం మంత్రి పొంగలిడి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, ధర్నా రాజశేఖర్ ,మిట్టపల్లి నాగి, నర్వినేని అశోక్, కొరివి నరసింహారావు, చింతనిపు శ్రీను, జవ్వాజి నాగరాజు, పొట్టపల్లి శ్రీను ,వేల్పుల రామారావు ,శీలం శ్రీనివాసరెడ్డి, ఈలప్రోలు వెంకటప్పయ్య ,షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు

# మూడో విడతలో ఓటెత్తిన ఓటర్లు



చర్చ, కొత్తగూడెం:పంచాయతీ ఎన్నికల్లో బాగంగా బుధవారం జరిగిన మూడో విడత పోలింగ్ లో ఓటర్లు పోటెత్తారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని పలు పంచాయతీలకు జరిగిన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం వరకు జరిగిన ఎన్నికల్లో 80 శాతంకు పైగా పోలింగ్ నమోదైంది. ప్రశాంతి నగర్, సంజయ్ నగర్ తదితర ప్రాంతాల్లో పోలింగ్ బూత్ ల వద్ద అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించేందుకు పలు ప్రయత్నాలు చేశారు. తమ గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ తుకారం రాథోడ్




చర్చ, భద్రాద్రికొత్తగూడెం :బుధవారం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జిల్లాలోని మంగపేట దమ్మపేట ,పట్వారి గూడెం ,వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది .రికార్డులను పరిశీలించడం జరిగినది ఎల్సిడిసి కుష్టు వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగ రేపటి నుండిజరుగుతున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తెలియజేశారు. ఆరోగ్య కేంద్రాలలో ఉన్న రక్త పరీక్ష కేంద్రాలను మరియు మందుల నిల్వ మరియు నిర్వహణ గురించి పరిశీలించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డి పీ ఎం ఓ మోహన్ మరియుమరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఐ ఎల్ పి ఏ రాష్ట్ర న్యాయవాదుల సదస్సుకు జిల్లా కోర్టు జడ్జిలను ఆహ్వానించిన కన్వీనర్ గోపికృష్ణ



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం లీగల్ :డిసెంబర్ 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగూడెం క్లబ్బులో జరగబోయే ఇండియన్ లాయర్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర న్యాయవాదుల సదస్సుకు జిల్లా కన్వీనర్ గోపికృష్ణ బుధ వారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్.సరిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్, అదనపు సీనియర్ జడ్జి కర్ణాటి కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.సుచరిత, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్ మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వనం వినయ్ కుమార్, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు లను శనివారం జరగబోయే సమావేశానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సుంకర భానుప్రియ , పట్టుపల్లి నిరంజన్ రావు,అంబటి రమేష్, ఎండి సాధిక్ పాషా ,ఎర్రపాటి కృష్ణ , వి .హరి, ఎర్ర కామేష్, విజయ్ తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన మహాత్మానగర్, చింతగుట్ట సర్పంచులు





చర్చ:- మానకొండూర్ :తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్, శంకరపట్నం మండలం చింతగుట్ట సర్పంచ్ కర్క చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెండో విడుత పంచాయతీ ఎన్నికల్లో మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పొన్నాల సంపత్ బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థిపై గెలుపొందారు. అయితే ఆయన రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనితీరు, కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో పని చేయాలనే తలంపుతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో ప్రజా భవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామ సర్పంచ్ కర్క చంద్రశేఖర్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వాగౌడ్, పార్టీ నాయకులు కర్క అనంతరెడ్డి, గంగుల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయానికి రాగా, చంద్రశేఖర్ రెడ్డి కి ఎమ్మెల్యేను డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు.

# అలరించిన వెల్ బేబి షో పోటీలు..



చర్చ,గోదావరిఖని: సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పటల్ లో వెల్ బేబీ షో పోటీలు నిర్వహించారు. ఈ పోటిల్లో ఆర్జీ వన్ ఉద్యోగుల కుటుం బీకుల చిన్నారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆర్జీ వన్ సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్,ఏరియా హాస్పిటల్ ఎసిఎంఓ డా.అంబిక ముఖ్య అతిదిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో మొదటి సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల చిన్నారులు పాల్గొన్నారు. పోటీల ఎంపికలో పిల్లల వయస్సు , బరువు, ఎత్తు ఆకర్షనీయమైన వస్త్రదారణ, అందమైన ముఖ వర్చస్సు, పిల్లల బుడి బుడి అడుగుల సవ్వడి పరిగణలోకి తీసుకొని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. బేబి కింగ్, బేబి క్వీన్, ప్రిన్స్, ప్రిన్సెస్ పోటీలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎంపికైన చిన్నారులకు సింగరేణి ఆవిర్భావ ప్రధాన వేడుకలో బహుమతుల ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమములో డా శ్రీనివాస్, డా మద్దిలేటి, డా. పద్మ, సేవా సెక్రటరి బీనా సింగ్, సేవా జాయింట్ సెక్రటరీ రజిత, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష, సంక్షేమ అధికారి శ్రీనివాస్, మాట్రీన్ నిర్మల పాల్గొన్నారు.

# సీతక్కే ములుగు కు శ్రీరామరక్ష





- స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ హవా...
- అక్క వెంటే అన్ని వర్గాల ప్రజలు
- అడుగడుగునా జననేతకు జన నీరాజనం
- 40 గ్రామాలలో కాంగ్రెస్ కు ఏకగ్రీవంగా పట్టం కట్టిన ప్రజానీకం
- మాజీ మంత్రి చందూలాల్ గ్రామంలో సైతం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికే ఏకగ్రీవం...
- ఖాతా తెరవని బిజెపి







**చర్చ, ములుగు జిల్లా బ్యూరో డిసెంబర్ 17: ( ములుగు )**
ములుగు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. ఇప్పటికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన మద్దతుదారులే అత్యధిక స్థానాల్లో గెలుపొందారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ మరోసారి రెండో స్థానానికి పరిమితమైంది... నియోజకవర్గంలో బిజెపి ప్రభావం అంతగా కనిపించలేదు. రెండో విడత పోలింగ్ లోను కాంగ్రెస్ మద్దతిచ్చిన అభ్యర్థుల జోరు జిల్లాలో స్పష్టంగా కనిపించింది.





ప్రతిపక్ష బీఆర్ఎస్ కన్నా రెట్టింపు పంచాయతీలలో హస్తం పార్టీ బలపరిచిన వారే గెలవడం జరిగింది.

**మూడో విడత లోను ప్రజలు కాంగ్రెస్ వైపు గానే తీర్పునిచ్చే అవకాశం సుస్పష్టంగా కనిపిస్తుంది...**

స్థానికంగా సీతక్క రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉండటం వలన గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే సీతక్క తోనే సాధ్యమంటూ సీతక్కే ములుగు కు శ్రీరామరక్ష అంటూ ప్రజలు భావిస్తున్నారు. గ్రామాల్లో ప్రచారాల్లోకి వెళ్లిన సందర్భంలోనూ సీతక్క కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానంటూ వాగ్దానాలు ఇవ్వడంతో ప్రజలంతా గతంలో సీతక్క చేసిన అభివృద్ధి, తోపాటు కరోనా కష్టకాలంలో ప్రజలను సొంత బిడ్డల్లా కాపాడుకున్న విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. అధికారంలో ఉన్న అధికారంలో లేకున్నా సీతక్క ప్రజల వెంటే ఉన్నారని అందుకే భారీ మెజారిటీతో హస్తానికే పట్టం కదుతున్నారని తెలుస్తోంది.

**40 గ్రామాలలో కాంగ్రెస్కు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ములుగు నియోజకవర్గ ప్రజాగణం...**

ఇప్పటికే ములుగు నియోజకవర్గంలో గ్రామాలు అభివృద్ధి జరగాలంటే సీతక్క వెంటే ఉండాలంటూ సీతక్క పై పూర్తికి మద్దతు తెలియజేస్తూ 40 గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థికే ఏకగ్రీవం చేశారు.



**మూడో విడత లోను కాంగ్రెస్ జోరే ఉండబోతుంది**


బుధవారం జరిగిన మూడో విడత లోను కాంగ్రెస్ జోరే కొనసాగింది ఓటర్లు ఏకపక్షంగా తీర్పునిచ్చారు. ఈ విజయంలో సీతక్క మాటే శాసనంగా భావించి జిల్లాస్థాయి, మండల స్థాయి నాయకులు పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ ప్రచారంలో కాంగ్రెస్ ప్రజా సంక్షేమ విధానాలను వివరిస్తూ గ్రామాభివృద్ధి ధ్యేయంగా కష్టపడి పని చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ కోసం
కష్టపడే క్యాడర్ కాంగ్రెస్ను విజయతీరాలకు చేర్చింది అని చెప్పడంలో ఎటువంటి మినహాయింపు లేదు.
మూడో విడత లోను కాంగ్రెస్ విజయపరంపర కొనసాగింది అఖండ మెజారిటీని కట్టబెట్టిన ప్రజలకు కష్టపడిన క్యాడర్కు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

**మూడు విడతల్లో పార్టీల వారీగా గెలిచిన అభ్యర్థులు జిల్లావ్యాప్తంగా...**

**ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం సర్పంచ్ స్థానాలు 152**
**కాంగ్రెస్ 122**
**బి ఆర్ ఎస్ 30**
**బిజెపి 0**



# సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా




**హైదరాబాద్ :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ వాయిదా పడింది. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20వ తేదీన బాధ్యతలు స్వీకరించాల్సి ఉండింది. అయితే, ముహూర్తాల కారణంగా బాధ్యతల స్వీకరణ రెండు రోజులు ముందుకు జరిగింది. డిసెంబర్ 20వ తేదీన సరైన ముహూర్తాలు లేవని.. 22కు వాయిదా వేయాలని ప్రజా ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. వారి విజ్ఞప్తులపై పంచాయతీరాజ్ శాఖ సానుకూల ంగా స్పందించింది. సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతల స్వీకరణ తేదీని 20 నుంచి 22వ తేదీకి మార్పు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే రోజున నూతన సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.ముగిసిన పంచాయతీ ఎన్నికలు. .బుధవారం)తో మూడు విడతల పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. బుధవారం మూడవ విడతలో భాగంగా 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు పోలింగ్ జరిగింది. ఈ విడతలో సుమారు 53 లక్షల వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో పోలింగ్ ముగిసింది. 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉండనుంది. సాయంత్రానికి ఫలితాలు రానున్నాయి. డిసెంబర్ 22వ తేదీన జరిగే మొదటి సమావేశంలో కొత్త పాలకవర్గాలు ప్రమాణస్వీకారం చేయనున్నాయి. 'గ్రామ పంచాయతీ సర్పంచినైన/సభ్యుడినైన ఐ (విజేత పేరు)ఐను నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధే యత కలిగి ఉంటానని, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని భగవంతుని పేర/సత్యనిష్ఠతో ప్రమాణం చేస్తున్నాను' అని ప్రతిజ్ఞ చేయనున్నారు.

# పల్లెపోరులో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ పలు చోట్ల ఘర్షణలు



**ఖమ్మం జిల్లా :** తెలంగాణ పంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ నేపథ్యంలో పలు చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఘర్షణలు జరిగాయి. ఖమ్మం జిల్లా టేకులపల్లి మండలం బద్దుతండాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఓ వ్యక్తి తొలుత గుర్తింపు కార్డ్? లేకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లాడు. ఓటు వేసేందుకు అధికారులు నిరాకరించడంతో వెనుదిరిగాడు. ఆ తరువాత గుర్తింపు కార్డుతో మరోసారి అక్కడికి వచ్చాడు. ఈ క్రమంలో గమనించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భుక్యా గంగారావు సదరు వ్యక్తి దొంగ ఓటు వేస్తున్నాడని ఆరోపించాడు. ఆగ్రహానికి గురై అతడిపై చేయిచేసుకున్నాడు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య జరిగిన వాగ్వాదం ఘర్షణకు దారి తీసింది. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. టేకులపల్లి సీఐ బత్తుల సత్య నారాయణ, ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు : నల్గొండ జిల్లా డిండి మండలం శాంతిగూడెంలోనూ రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఒకరికి గాయం అయింది. అతడిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.సర్పంచ్ అభ్యర్థి వద్ద నగదు స్వాధీనం : కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్‌లో సర్పంచ్ అభ్యర్థి వద్ద పోలీసులు నగదు స్వాధీనం చేసుకన్నారు. స్థానిక పోలింగ్ కేంద్రం దగ్గరలో జనం గుమిగూడి ఉండటంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. సర్పంచ్ అభ్యర్థి వద్ద రూ.28,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్–కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ : పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. పరిగి మండలం మాదారంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఓటింగ్ సరళిని పరిశీలించేందుకు బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రాములు పోలింగ్ కేంద్రానికి వెళ్లారు. అదే టైంలో అక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు, రాములుకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో కాంగ్రెస్ మద్దతుదారులు ఆయనపై దాడికి పాల్పడ్డారు. గాయపడిన రాములును పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.ఆసుపత్రిలో రాములును మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ ఘటనపై ఉన్నత అధికారులు నిష్పాక్షికంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ స్నేహ నెహారా మాదారం గ్రామానికి బయలుదేరి వెళ్లారు.పోలీసులతో వాగ్వాదం : సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం దర్శించర్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు పోలింగ్ బూత్ వద్ద ప్రచారం నిర్వహిస్తున్నారంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఆందోళనకారులను పోలీసులు చెదరగొట్టారు. నేరేడుచర్ల మండలం ఎల్బీ నగర్ పోలింగ్ కేంద్రాల వద్ద స్వల్ప ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం నిర్వహిస్తున్నారని ఇరు పార్టీల నేతలు వాగ్వాదానికి దిగారు.

# షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా



**మహబూబ్ నగర్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధీమాను వ్యక్తం చేశారు. బుధవారం మహబూబ్ నగర్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహబూబ్ నగర్, హన్వాడ మండల బీఆర్ఎస్ సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపిందని ఆరోపించారు. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాలన్నారు. ఆ నిధులను ఆపే హక్కు ఎమ్మెల్యే, నాయకుడికిని లేదని చెప్పారు. సర్పంచ్ లకు సహాయం చేసేందుకు లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.రైతులు యూరియా కోసం చెప్పులను లైన్లలో పెట్టడం వల్ల ప్రభుత్వం పరువు పోతుందని ముఖ్యమంత్రి తెలివిగా 'యూరియా యాప్' తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు.గ్రామాల్లో పార్టీ బలంగా ఉంది : ఆల వెంకటేశ్వర్ రెడ్డిరానున్న ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తుందని ఆల వేంకటేశ్వర్ రెడ్డి అన్నారు. పార్టీకి పట్టుకొమ్మలైన నాయకులు, కార్యకర్తలకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటదని వెల్లడించారు. పాలమూరు ప్రాజెక్ట్ కోసం కేసీఆర్ సమావేశం పెట్టి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నారని వివరించారు.ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, హన్వాడ మాజీ ఎంపీపీ బాలరాజు, మాజీ జడ్పీటీసీ నరేందర్, మహబూబ్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, పార్టీ హన్వాడ మండల అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, రహమాన్ సీనియర్ నాయకులు కొండ లక్ష్మయ్య, శ్రీనివాసులు, చెన్నయ్య, అల్లావుద్దీన్, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై న్యాయ పోరాటం చేస్తాం



**హైదరాబాద్ :** ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మండిపడ్డారు. ట్రిబ్యునల్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించడంలో స్పీకర్ విఫలమయ్యాడని విమర్శించారు. ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వేటును తిరస్కరిస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ తీర్పు వెలువరించిన అనంతరం.. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి కేపీ వివేకానంద మాట్లాడారు. ఫిరాయింపు లను అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి బాహాటంగా సమర్థించుకు న్నారని గుర్తుచేశారు. సీఎం సమర్థింపులకు అనుగుణంగా స్పీకర్ తీర్పునిచ్చారని మండిపడ్డారు.ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కేపీ వివేకానంద అన్నారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు బాహాటంగానే కాంగ్రెస్‌లో ఉన్నారని తెలిపారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కోసం పనిచేశారని చెప్పారు. కాంగ్రెస్ ఫ్లెక్సీలు, పోస్టర్లలో ఫిరాయించిన ఎమ్మెల్యేల ఫొటోలు ఉన్నాయని తెలిపారు. స్పీకర్ తీర్పుపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనే ఇవాళ తీర్పు ఇచ్చారని కేపీ వివేకానంద తెలిపారు. మిగతా ఐదుగురు ఎమ్మెల్యేలపై అడిగితే స్పీకర్ నుంచి సమాధానం లేదని అన్నారు. న్యూఇయర్ వేడుకలు ఎక్కడ జరుపుకుంటారో నిర్ణయించుకోండి అని సుప్రీంకోర్టు తీవ్రంగా హెచ్చరించడంతో స్పీకర్ ఈ తీర్పును వెలువరించారని అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణను పొడిగిస్తే చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు హెచ్చరించిందని గుర్తుచేశారు. స్పీకర్ నోటీసులకు కడియం శ్రీహరి, దానం నాగేందర్ నుంచి ఎలాంటి జవాబు రాలేదని అన్నారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు.అసెంబ్లీ రూల్స్ బుక్ ప్రకారం జడ్జిమెంట్ కాపీ తమకు ఇవ్వాలని కేపీ వివేకానంద డిమాండ్ చేశారు. స్పీకర్ జడ్జిమెంట్ కాపీని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారని తెలిపారు. కానీ జడ్జిమెంట్ తయారైందా లేదా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. సుప్రీంకోర్టు గడువు రేపటితో ముగుస్తుందని తీర్పు ఇచ్చినట్లు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో ఉన్నామంటున్నా రని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఆ 10 మంది బీఆర్ఎస్‌లోనే ఉన్నారని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ 10 మంది ఎమ్మెల్యేలు ఏ ముఖం పెట్టుకుని ప్రజల్లో తిరుగుతారని నిలదీశారు. మా పోరాటం ఫలితంగానే స్పీకర్ ఈ తీర్పు ఇచ్చారని అన్నారు. తెలంగాణ స్పీకర్ కార్యాల యం సుప్రీం కోర్టులో పరువు తీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# ఐడీపీఎల్ భూములపై తెలంగాణ సర్కార్ యుద్ధం




**హైదరాబాద్ :** హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న బాలానగర్ ఐడీపీఎల్ భూములు ఇప్పుడు రాజకీయ మరియు న్యాయ పోరాటానికి కేంద్ర బిందువుగా మారాయి. వందల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోందన్న ఆందోళనల నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం తన వ్యూహానికి పదును పెట్టింది.వివాదానికి ప్రధాన కారణం ఏమిటి?1960వ దశకంలో డ్రగ్ తయారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఐడీపీఎల్‌కు అప్పగించిన 902 ఎకరాల భూమి ఇప్పుడు వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. 2003లో కంపెనీ కార్యకలాపాలు నిలిచిపోయినప్పటి నుండి ఈ భూమి నిరుపయోగంగా ఉంది.కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృషా?రావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితల మధ్య ఈ భూములపై జరిగిన పరస్పర ఆరోపణలు చర్చనీయాంశమయ్యాయి. విలువైన ఈ భూములపై కబ్జాదారుల కన్ను పడిందని, వేల కోట్ల ఆస్తి అన్యాక్రాంతం అవుతోందని ప్రభుత్వం గుర్తించింది.రాష్ట్ర ప్రభుత్వ వ్యూహం: కి కీలక ఆదేశాలు భూములను తిరిగి తన స్వాధీనంలోకి తెచ్చుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది902 ఎకరాల భూమిని తిరిగి తీసుకునేందుకు హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. గతంలో బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ అండ్ ఫైనాన్షియల్ రీకన్‌స్ట్రక్షన్ ( ఇచ్చిన స్టే ఉత్తర్వులను సవాలు చేయాలని నిర?యించింది.కేంద్రం వర్సెస్ రాష్ట్రం: వరి వాదన వారిదేఈ భూముల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచనలు వేర్వేరుగా ఉండటం వివాదాన్ని మరింత క్లిష్టతరం చేస్తోంది. న్యాయ పరమైన చిక్కులు2003లో ఐడీపీఎల్ మూత పడిన తర్వాత, ఆ భూమిని స్వాధీనం చేసుకు నేందుకు అధికారులు ప్రయత్నించగా.. బీఐఎఫ్ ఆర్ అడ్డుకుంది. అప్పట్లో కలెక్టర్ ఇచ్చిన ఆదే శాలపై స్టే విధించడంతో ప్రక్రియ స్తంభించిపోయింది. తాజాగా ప్రభుత్వం తీసుకున్న న్యాయ సలహాల ప్రకారం, ఈ స్టే ఎత్తేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేయనున్నారు. వందల ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి కాపాడి, దాని ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ వ్యవహారం ఇప్పుడు కేవలం భూ వివాదం మాత్రమే కాదు, కేంద్ర–రాష్ట్రాల మధ్య హక్కుల పోరాటంగా మారింది. హైకోర్టు ఈ పిటిషన్‌ను ఎలా స్వీకరిస్తుంది? తదుపరి విచారణలో ఎలాంటి మలుపులు చోటు చేసుకుంటాయి? అన్నది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.

# ఓటమి భయం ఆత్మహత్యకు యత్నించిన సర్పంచ్ అభ్యర్థి



**ఆసిఫాబాద్:** తెలంగాణ పంచాయతీ ఎన్నికలు తుది దశకు చేరుకున్నాయి. (బుధవారం) మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. ఉదయం 7 గంటలకే పోలింగ్ మొదలైంది. జనం పెద్ద ఎత్తున పోలింగ్ బూత్‌ల వద్దకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ ఉన్నారు. మూడవ దశలో భాగంగా 182 మండలాల్లోని 4,159 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే వీటిలో 394 సర్పంచి స్థానాలు, 7,908 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు పోలింగ్ జరుగుతోంది. ఈ విడతలో సుమారు 53 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఓటమి భయంతో ఆత్మహత్యాయత్నంఈ సారి పంచాయతీ ఎన్నికల్లో డబ్బుల వరద పారింది. గెలుపు దక్కించుకోవటం కోసం సర్పంచ్ అభ్యర్థులు పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు చేశారు. మందు, ముక్క, డబ్బులతో ఓటర్లను ముంచెత్తారు. అయితే, డబ్బులు పంచలేకపోయిన వారు ఓటమి భయంతో అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే కొమురంభీం ఆసిఫాబాద్ లో విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. కాగజ్ నగర్ మండలం రాస్పెల్లికి చెందిన సర్పంచ్ అభ్యర్థి బొమ్మెల్ల రాజయ్య అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. డబ్బులు లేకపోవడంతో ఓటమి పాలవుతానన్న భయంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని కుటుంబసభ్యులు చెబుతున్నారు. రాజయ్య ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# కేపీహెచ్‌బీ పరిధిలో ర్యాగింగ్ భూతానికి ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి ఆత్మహత్య



**హైదరాబాద్ :** నగరంలోని కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతుంది. కళాశాలలో ర్యాగింగ్ భరించలేక ఇగ్నైట్ జూనియర్ కళాశా లలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న శ్రీకేతన్ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నా డు.తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించ డం వెనుకు అను మానాలు రేకెత్తుతు న్నాయి . మృతుడి తండ్రి మాట్లాడుతూ కళాశాల సిబ్బంది జరిగిన ఘటనను చెప్పగానే కళాశాలకు బయలు దేరామని, తాము కళాశాలకు చేరకుండానే మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి ఎందుకు తరలించారని ప్రశ్నించారు. తన కుమారుడు ఆరు అడుగుల ఎత్తు ఉంటాడని కిటికికి ఉరివేసుకుని ఎలా ఆత్మహత్య చేసుకుంటాడని అనుమనం వ్యక్తం చేశారు.కళాశాలలో కుమారుడిని చేర్చినపుడు కేవలం 120 మంది మాత్రమే ఉన్నారని, సీనియర్స్ లేరని యాజమాన్యం చెప్పిందని అన్నారు. సీనియర్స్‌తో లేదా సహచరుల ర్యాగింగ్‌తో వేధింపులకు గురై చనిపోయాడో తేల్చాలని, తన కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాలేజ్ వద్ద విద్యార్థి కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు



**ఖమ్మం రూరల్, డిసెంబర్ 17 :** మున్సిపల్ కార్మికుల సంక్షేమం, ఆరోగ్య భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్ లోని టి సి వి ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ కార్మికులు, ఆయా విభాగాల అధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన కమిషనర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో 186 మంది పారిశుధ్య కార్మికులు నిత్యం సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అయితే కార్మికుల ఆరోగ్య భద్రతకుగాను ఈఎస్ఐ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. తద్వారా ఈఎస్ఐ హాస్పిటల్ తో పాటు ఇతర కార్పొరేట్ హాస్పిటల్స్‌లో నగదు రహిత సేవలు పొందవచ్చన్నారు. ఈ సౌకర్యాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా కార్మికుల ఆర్థిక భద్రత నిమిత్తం పీఎఫ్ సౌకర్యం సైతం అందుబాటులోకి వచ్చిందన్నారు. కార్మికులు స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగా పారిశుధ్య చెత్త సేకరణ విధుల్లో మెరుగైన సేవలను అందించాలని సూచించారు. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో అధికారులతో పాటు కార్మికుల పాత్ర చాలా కీలకమన్నారు. ఇంటి పన్నులు 100కు 100 శాతం వసూలు చేస్తేనే వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆ దిశగా సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధిలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సుందర మున్సిపాలిటీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్మికులు, అధికారులు సమన్వయంతో మెలిగి మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు శ్రీధర్ రెడ్డి, ఉమా, శ్రీనివాస్, కిరణ్, ఇంజినీరింగ్, రెవెన్యూ, అకౌంట్స్ విభాగానికి సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతాం



**ఉప్పల్ డిసెంబర్ 17 :** ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లలో దశలవారీగా అభివ ృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అభివ ృద్ధి పనులలో భాగంగా బుధవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలో రూ.కోటి 20 లక్షల వ్యయంతో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి ఓల్డ్ మల్లాపూర్‌లో 50 లక్షలు, బాబానగర్, గోకుల్‌నగర్ కాలనీలలో 70 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా ఎప్పటి కప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఎక్కడైన పెండింగ్ పనులు ఉన్నైట్లెతే తన ద ృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీవాసులకు సూచించారు. అభివ ృద్ధి పనులలో నాణ్యత లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, స్థానిక నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, కుంటి కృష?, రాపోలు రాపోలు సతీష్, నెమలి రవి, పీఆర్. ప్రవీణ్, జలగం శ్రీనివాస్, నాగారం బాబు మాదిగ, దుర్గయ్య, పీరూనాయక్, ఉస్మాన్, కర్రె శంకర్, మసూద్, అహ్మద్, మెండ రఘు, రమణ, శంకర్‌రెడ్డి, హనుమాండ్ల విజయ్, సానల రవి, వెంకట్, భాస్కర్, రమేష్‌నాయక్, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ హిందువులకు క్షమాపణ చెప్పాల్సిందే



**విశాఖపట్నం, డిసెంబర్ 17:** తిరుమల పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అని జగన్ వ్యాఖ్యలు చేయడం దారుణమని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసానంద సరస్వతి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ తక్షణమే హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పరకామణి కేసును హైకోర్టు సీరియస్‌గా తీసుకుందన్నారు. హిందూ దేవాలయాలపై జగన్‌కు ఎందుకు ఇంత ద్వేషమని ప్రశ్నించారు. లోక్ అదాలత్‌లో కేసును రాజీ చేయించినట్లు డ్రామా ఆడారని ఆరోపించారు. గత టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కనుసనల్లో ఈ వ్యవహారం జరిగిందని సంచలన కామెంట్స్ చేశారు.ఒక సాధారణ ఉద్యోగి రూ.14.40 కోట్లు ఎలా ఇచ్చారని నిలదీశారు. ఒక సాధారణ ఉద్యోగి రవికుమార్ 14.40 కోట్లు ఇచ్చారంటే అవినీతి ఎంత మొత్తంలో జరిగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. జగన్‌కు హిందువులు ఓట్లు వేయలేదా అని అడిగారు. పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తిని జగన్మోహన్ రెడ్డి వెనకేసుకొచ్చారని మండిపడ్డారు. తిరుమలలో జరిగిన బ్రహ్మోత్సవాలకు జగన్ ఏనాడు సతీసమేతంగా హాజరు కాలేదని తెలిపారు.జగన్‌మోహన్ రెడ్డి తిరుమల డిక్లరేషన్‌పై ఏనాడు సంతకం పెట్టలేదని అన్నారు. జగన్‌కు హిందువులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చి పక్కన పెట్టినా కూడా.. జగన్‌కు బుద్ధి రావడం లేదన్నారు. హిందూ మతంపై దాడి చేయడమే జగన్ పనిగా పెట్టుకున్నారని స్వామి శ్రీనివాసానంద సరస్వతి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## మాజీ ఎంపీ టీడీపీ సీనియర్ నేత ఇంట్లో విషాదం



**అమరావతి:** మాజీ ఎంపీ, టీడీపీ సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్ రావు కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తల్లి వెంకట నరసమ్మ (99) ఈ రోజు తెల్లవారుజామున కన్నుమూశారు. వృద్ధాప్య కారణాలతో ఆమె తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మాజీ ఎంపీ నివాసానికి చేరుకుని తమ సంతాపాన్ని తెలిపారు.వెంకట నరసమ్మ అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం పెద్ద అవుటుపల్లి గ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆమె మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, పార్టీ నేతలు, అభిమానులు సోషల్ మీడియాలో సంతాపం తెలుపుతున్నారు.

## 112 కేజీల గంజాయి పట్టివేత ఒకరి అరెస్ట్



**కృష్ణా జిల్లా, డిసెంబర్ 17:** రాష్ట్రంలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోంది. గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది. పోలీసులు ఎక్కడిక్కడ తనిఖీలు నిర్వహించి గంజాయిని తరలించే ముఠాను అడ్డుకుని అరెస్ట్‌లు చేస్తున్నారు. తాజాగా గన్నవరంలో గంజాయి అక్రమ రవాణాను పోలీసులు అడ్డుకుని భారీగా గంజాయిని సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే.కృష్ణా జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. గన్నవరంలోని బీబీ గూడెం అండర్ పాస్ వద్ద పోలీసులు (బుధవారం) వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించి వెంటనే అడ్డుకున్నారు. దాదాపు 112 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న మహారాష్ట్ర పూణేకు చెందిన దీపక్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు పూర్వాపరాలను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వివరించారు. సాధారణ వాహన తనిఖీల్లో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్నామని ఎస్పీ తెలిపారు. పెనమలూరులో కూడా గంజాయి ప్యాకెట్లు పార్శిల్ చేస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ విద్యాసాగర్ వెల్లడించారు.

## అమరావతిలోనే రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్



**అమరావతి, డిసెంబర్ 17:** గణతంత్ర దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి రిపబ్లిక్ డే వేడుకలను రాష్ట్ర రాజధాని అయిన అమరావతిలోనే నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రతి ఏటా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే, ఈసారి మాత్రం రాజధాని అమరావతిలోనే రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు సీఆర్డీఏ ఆఫీసు సమీపంలో 20 ఎకరాల్లో రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాట్లు చేయాలని సీఆర్డీఏకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

# కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం పవన్ కీలక సూచనలు

**అమరావతి, డిసెంబర్ 17:** రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్లు అందరికీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. 5 వ జిల్లా కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 4 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేశామన్నారు. 1.20 లక్షల ఫాం పాండ్స్ తవ్వి లక్ష్యాలను చేరుకున్నామన్నారు. రూ. 4,330 కోట్ల మేర నిధులను వేతనాలుగా నరేగా నుంచి చెల్లించామని.. గ్రామ పంచాయితీల్లో రెవెన్యూ ఆర్జనపై కూడా దృష్టి సారించామని చెప్పారు.గ్రామీణ స్థాయిలో పాలనా సామర్థ్యాల పెంపు కోసం కృషి చేయాలని సూచించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధిపైనా కలెక్టర్లు దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్ర పథకాల అమలులో వంద శాతం ఫలితాలు సాధించిన అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు.కలెక్టర్ల కాన్ఫరెన్స్.. డేటా డ్రైవెన్ గవర్నెన్స్‌పై సీఎం ఫోకస్అధ్యక్షతన సచివాలయంలో (బుధవారం) 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. సుపరిపాలన, సుస్థిరాభివృద్ధి, సంక్షేమం అజెండాగా రెండు రోజుల పాటు కలెక్టర్ల కాన్ఫరెన్స్



జరుగనుంది. జీఎస్డీపీ లక్ష్యాలు, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు, సుస్థిరాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించనున్నారు. కేంద్ర నిధులను వివిధ ప్రభుత్వ శాఖలు ఏ విధంగా వినియోగించారు... యూసీలను ఏ మేరకు జారీ చేశాయనే అంశాలపై సమీక్ష జరుపనున్నారు.సూపర్ సిక్స్ పథకాల అమలు, ఇ-ఆఫీస్, డేటా డ్రైవెన్ గవర్నెన్స్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సీఎం సమీక్ష చేయనున్నారు. క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్లు చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేయనున్నారు ముఖ్యమంత్రి. ఇక ఈ కలెక్టర్ల సదస్సులో సీఎస్ కె.విజయానంద్ ప్రారంభోపన్యాసం చేశారు. పాలనా సమీక్షకు కలెక్టర్ల సదస్సు కీలక భూమిక పోషిస్తోందని తెలిపారు. మొంథా సైక్లోన్ సమయంలో వేగంగా స్పందించిన జిల్లా కలెక్టర్లందరికీ అభినందనలు తెలియజేశారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ సహా మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకున్నామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ దీర్ఘకాలిక లక్ష్యాలు, జిల్లాల అభివృద్ధి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, ప్రజల్లో సంతృప్త స్థాయి వంటి అంశాలపై చర్చించుకుందామన్నారు. ఆరు జిల్లాల కలెక్టర్లు తాము అవలంభించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ప్రెజెంట్ చేయబోతున్నారని చెప్పారు. రహదారి భద్రతపై కూడా అంతా దృష్టి పెట్టాల్సి ఉందని. ఈ అంశంపైనా సమావేశాల్లో విస్తృతంగా చర్చించాల్సి ఉందని సీఎస్ విజయానంద్ పేర్కొన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖల మంత్రులు హాజరయ్యారు.

# అవి ప్రభుత్వ కాలేజీలే మెడికల్ కళాశాలలపై సీఎం చంద్రబాబు స్పష్టత

**అమరావతి, డిసెంబర్ 17:** పీపీపీ పద్ధతిన మెడికల్ కాలేజీల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టతనిచ్చారు. కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. పీపీపీ ద్వారా మెరుగ్గా సేవలు అందుతాయని స్పష్టం చేశారు. వైద్య కళాశాలలు ప్రైవేటుపరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నా.. అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని క్లారిటీ ఇచ్చారు. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుందని తెలిపారు. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లో అందుతాయని.. సీట్లు కూడా పెరిగాయని చెప్పుకొచ్చారు.రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారని మండిపడ్డారు. ఆ డబ్బు ఉంటే రెండు మెడికల్ కాలేజీలను నిర్మించే వాళ్లమన్నారు. రుషికొండ ప్యాలెస్ ఇప్పుడు ఓ వైట్ ఎలిఫెంట్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోందని తెలిపారు. విమర్శలు చేస్తే భయపడేది లేదని.. వాస్తవాలన్నీ ప్రజలకు తెలియాలని అన్నారు. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారని... కానీ అది ప్రైవేటు వ్యక్తులది అయిపోతుందా అని ప్రశ్నించా రు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులు చాలా ఉన్నాయని.. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తుచేశారు. అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చారని.. 13-14 శాతంతో అప్పులు తీసుకువచ్చి సమస్య సృష్టించారని విమర్శించారు. అనాలోచిత



ధోరణితో ఎస్టాబ్లిష్‌మెంట్ వ్యయం భారీగా చేశారని తెలిపారు. ఇప్పుడు అప్పులు రీ-షెడ్యూలు చేస్తున్నామని.. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికతో అప్పులను రీ-షెడ్యూలింగ్ చేస్తున్నామని సీఎం వెల్లడించారు.ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలి. జిల్లాల కలెక్టర్ల సదస్సులో మొక్కుబడి చర్చలు కాకుండా అర్థవంతమైన సమీక్ష, చర్చలు జరగాలని సీఎం అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలని.. నిరంతరం వివిధ అంశాలను తెలుసుకుంటూ అభివృద్ధిలో భాగమవ్వాలని సూచించారు. ప్రజా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని తెలిపారు. జీఎస్డీపీ, కేపీఐ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు కలెక్టర్ల సదస్సులో చర్చిస్తున్నామన్నారు. నిర్దేశించిన లక్ష్యాల ద్వారా ఫలితాలు ఎలా వస్తున్నాయన్నదే ముఖ్యమని సీం అన్నారు. వ్యవస్థలో ఉండే లోపాలను గుర్తించి వాటిని వినియోగించి పని నుంచి తప్పించుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉందని. ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్ద నుంచి వేరే వారికి పంపించేస్తున్నారని మండిపడ్డారు.కానిస్టేబుళ్లకు నియామకపత్రాలు ఇవ్వడంపై.ఫిర్యాదులన్నీ పరిష్కారం కావాలని.. డేటా డ్రైవెన్ గవర్నెన్సు ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. మనం చక్కగా ప్రజలకు సేవలందిస్తున్నామని... కానీ మరింత సమర్థవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లోటు పాట్లను సవరించుకుంటేనే ప్రజల్లో సంతృప్తి వస్తుందన్నారు. 5,757 మందికి కానిస్టేబుళ్లుగా నియామక పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమనిపించిందని సీఎం తెలిపారు. నియామకపత్రం తీసుకున్న ఓ కానిస్టేబుల్ తన ఊరికి రోడ్డు లేదని అడిగారని.. ఉప ముఖ్యమంత్రికి సమాచారం అందిస్తే. తన శాఖకు సమాచారం పంపి అదే వేదిక నుంచి ఆ రోడ్డుకు రూ.3.90 కోట్లు మంజూరు చేయించారని చెప్పుకొచ్చారు. డిప్యూటీ సీఎం వేరే రంగం నుంచి వచ్చినా... పరిపాలనలో చక్కటి పనితీరు కనబరుస్తు న్నారని కొనియాడారు. మంత్రి లోకేష్ గూగుల్ డేటా సెంటర్ విశాఖకు తీసుకు వచ్చారని.. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లు నడపాలి సేవలు అందించాలని సూచించారు. గత పాలకుల నిర్వాకం వల్ల కేంద్ర ప్రాయోజిత పథకాలన్నీ నిర్వీర్యం అయిపో యాయని. వాటిని తిరిగి ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# సొంత ఇలాకా పులివెందులలో జగన్‌కు భారీ షాక్

**కడప, డిసెంబర్ 17:** వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. సాధారణ ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత అనేక మంది వైసీపీ శ్రేణులు పార్టీకి రాజీనామా చేశారు. మాజీ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితులు కూడా పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. పలు నియోజవర్గాల్లో వైసీపీకి చెందిన కీలక వ్యక్తులు కూడా ఆ పార్టీని వీడటం జగన్‌కు గట్టి దెబ్బే అని చెప్పుకోవాలి. ఇప్పుడు సొంత ఇలాకా పులివెందులలో కూడా జగన్‌కు ఆ పార్టీ శ్రేణులు బిగ్ షాక్ ఇచ్చారు. జగన్ రాజకీయ కంచుకోట పులివెందులను టీడీపీ బద్దలు కొడుతోంది. జగన్ అనచురుడు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఇటీవల కాలంలో పులివెందుల్లో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా వలసలు పెరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా పులివెందుల



నియోజకవర్గంలోని వేంపల్లిలో వైసీపీ నేత, జగన్ రెడ్డి అనుచరుడు చంద్రశేఖర్ రెడ్డి అలియాస్ దిల్ మాంగే టీడీపీలో చేరారు. వందలాది మంది వైసీపీ కార్యకర్తలతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి టీడీపీలో చేరారు. టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి సమక్షం లో జగన్ అనుచరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వేంపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నేతలకు బీటెక్ రవి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ పొలిట్ బ్యూరో శ్రీనివాసుల రెడ్డి, ఇతర టీడీపీ నేతలు హాజరయ్యారు.

# శ్రీచరణికి ఏపీ సర్కార్ భారీ నజరానా రూ. 2.5 కోట్ల చెక్‌తోపాటు ఉద్యోగం

**అమరావతి:** క్రీడారంగంలో రాణిస్తున్న యువ ప్రతిభకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన యువ మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం తరపున భారీ ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేశారు. రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం నాడు శ్రీచరణిని సత్కరించి, రూ. 2.5 కోట్ల చెక్‌ను అందజేశారు. టీమిండియా అండర్-19 మహిళల జట్టు టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించిన వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీచరణి ఒకరు. ఈ ఘనత సాధించినందుకు గాను గతలో ప్రభుత్వం ఆమెకు నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. ఆ హామీని నెరవేరుస్తూ, ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి నారా లోకేష్ ఆమెకు ఈ రివార్డును అందజేశారు.కడప జిల్లాకు చెందిన శ్రీచరణి అంతర్జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ




ప్రోత్సహకాలు ప్రకటించింది. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని కేటాయించింది. డిగ్రీ పూర్తయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగాన్ని కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.మంత్రి నారా లోకేష్ ఏమన్నారంటే.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "తెలుగు అమ్మాయి అంతర్జాతీయ స్థాయిలో రాణించడం మన రాష్ట్రానికి గర్వకారణం. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. శ్రీచరణి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలి," అని ఆకాంక్షించారు. ఈ నగదు ప్రోత్సాహకం ఆమె భవిష్యత్ శిక్షణకు, క్రీడా అవసరాలకు ఉపయోగపడు తుందని తెలిపారు.ప్రభుత్వం నుంచి ఇంతటి భారీ ప్రోత్సాహకం లభించడం పట్ల శ్రీచరణి, ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు అండగా నిలిచినందుకు మంత్రి లోకేష్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో భారత సీనియర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి మరింతగా రాణిస్తానని శ్రీచరణి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఏపీలో ముస్లింలకు శుభవార్త చెప్పిన కూటమి ప్రభుత్వం

**విజయవాడ, డిసెంబర్ 17:** ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింలకు కూటమి ప్రభుత్వ శుభవార్త చెప్పింది. వచ్చే ఏడాది (హజ్ 2026) హజ్ యాత్రకు విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ నుంచి వెళ్లే హాజీలకు ఏపీ ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించనుంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ ప్రోత్సాహకం అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవో విడుదల చేశారు.గతంలో హజ్ యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు వంటి ఇతర మెట్రో నగరాల నుంచి మక్కాకు తరలివెళ్లేవారు. ఇప్పుడు విజయవాడలో ఎంబార్కేషన్ సెంటర్ ఏర్పాటుతో భక్తులకు భారీ ఉపశమనం కలిగింది. ఈ సెంటర్ నుంచి వెళ్లేందుకు అదనపు ఖర్చు (రూ.68 వేల వరకు) భరించకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల సబ్సిడీ ఇస్తోంది.ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 347 మంది అభ్యర్థులు విజయవాడ హజ్ ఎంబార్కేషన్ సెంటర్ ద్వారా నమోదు చేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక పర్యవేక్షణలో యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకొంటున్నారని హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా తెలిపారు.కేంద్ర ప్రభుత్వం విజయవాడను అధికారిక ఎంబార్కేషన్ పాయింట్‌గా ఆమోదించడంతో ఈ సౌకర్యం సాధ్యమైంది. గత హజ్‌లో విజయవాడను ఎంచుకున్న 72 మంది హాజీలకు కూడా లక్ష రూపాయలు అందజేశారు. ఈ నిర్ణయం ముస్లిం సోదరుల్లో ఆనందాన్ని నింపుతోంది. హజ్ యాత్రికులు విజయవాడ సెంటర్‌ను ఎక్కువగా ఎంచుకోవాలని హజ్ కమిటీ కోరుతోంది. ఇది రాష్ట్ర మైనారిటీ సంక్షేమంలో కీలక మైలురాయని బాషా చెప్పుకొచ్చారు.

# ఆపరేషన్ సిందూర్‌పై కామెంట్స్ క్షమాపణ చెప్పనన్న మహారాష్ట్ర మాజీ సీఎం


**మహారాష్ట్ర:** ఆపరేషన్ సిందూర్‌పై తను చేసిన కామెంట్స్‌తో దుమారం రేగుతుండటంపై మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ స్పందించారు. ఈ కామెంట్స్‌పై తాను క్షమాపణ చెప్పనని స్పష్టం చేశారు. తాను తప్పుగా ఏమీ మాట్లాడలేదని, కాబట్టి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు పుణెలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో చవాన్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ మొదటి రోజే భారత్ యుద్ధ విమానాలను పాక్ కూల్చేసిందని సంచలన కామెంట్స్ చేశారు. తాజాగా తన వ్యాఖ్యలను ఆయన సమర్థించుకున్నారు. తన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని తేల్చి చెప్పారు. దీంతో, బీజేపీ నేతలు ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చవాన్ వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా నేరుగా సీనియర్ నేత రాహుల్ గాంధీని టార్గెట్ చేశారు. తన పార్టీ సభ్యుడి వ్యాఖ్యలను ఖండించకపోవడం రాహుల్ గాంధీ మైండ్ సెట్‌ను తెలియజేస్తోందని అన్నారు. సైన్యాన్ని అవమానించడం కాంగ్రెస్ పార్టీ తీరని ఆగ్రహం వ్యక్తం



చేశారు. చవాన్‌తో పాటు రాహుల్ గాంధీ కూడా గతంలో ఇలాంటి వ్యాఖ్యలు చేశారని అన్నారు. సైన్యాన్ని అవమానించే హక్కు ఎవరికీ లేదని టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. ఇలాంటి వ్యా?్యలు చేసేవారికి దేశ ప్రయోజనాలు పట్టవని మండిపడ్డారు. బీజేపీ రాజ్యసభ ఎంపీ బ్రిజ్ లాల్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యావత్ దేశం ఈ కామెంట్స్‌ను విన్నదని, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. మరోవైపు, ఈ వివాదంపై కాంగ్రెస్ కూడా స్పందించింది. ఈ కామెంట్స్‌పై ఝార?ండ్ నేత, లోక్‌సభ ఎంపీ సుఖ్‌దియో భగత్ స్పందించారు. 'ఆయనకు ఈ సమాచారం ఎక్కడి నుంచి వచ్చిం దో ఆయనే చెప్పాలి. మాకు సైన్యం గర్వకారణం. ఉగ్రవాదం, పాక్‌పై పోరులో ప్రభుత్వానికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుంది' అని అన్నారు. ఏప్రిల్ 22న కశ్మీర్‌లోని పహల్గామ్‌లో మారణహోమం సృష్టించిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను తుదముట్టించేందుకు భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. పాక్ ప్రయోగించిన అనేక డ్రోన్స్, మిసైళ్లను గగనతలంలోనే భారత్ ధ్వంసం చేసింది. పాక్‌కు చెందిన పలు యుద్ధ విమానాలను కూడా కూల్చేసి

# రాష్ట్రపతిగా వాజ్‌పేయీ ప్రధానిగా అడ్వాణీ బీజేపీ ఫస్ట్ ప్లాన్ ఇదే కానీ ఆయన తిరస్కరించారెందుకు


**న్యూఢిల్లీ:**మాజీ భారత ప్రధాని, బీజేపీ దిగ్గజ నేత, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ గురించి తాజాగా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. '2002లో ఏపీజే అబ్దుల్ కలాం పేరును ఖరారు చేయడానికంటే ముందు, వాజ్‌ఎయీని రాష్ట్రపతిని చేయాలని, లాల్‌కృష్ణ అడ్వాణీకి ప్రధానమంత్రి బాధ్యతలు అప్ప గించాలని బీజేపీ భావించింది. అయితే ఈ ప్రతిపాదనను వాజ్‌పే యీ సున్నితంగా తిరస్కరించారు.' 1998–2004 వరకు వాజపే యీ మీడియా సలహాదారుగా పనిచేసిన అశోక్ టాండన్, ప్రభాత్ ప్రకాశన్ రాసి రిలీజ్ చేసిన 'అటల్? సంస్మరణ' పుస్తక ంలో ఈ ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి.ఎందుకు వద్దన్నారు'అప్పటికి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంది. కనుక వాజ్‌పేయీని రాష్ట్రపతి చేయడం సులువే. కానీ కేవలం మెజారి టీ ఉందన్న కారణంతో ఒక జననేతను రాష్ట్రపతిని చేయడం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యానకి మంచిది కాదని, అది తప్పుడు సంప్రదాయానికి దారితీస్తుందని వాజ్‌పేయీ స్పష్టం చేశారు. ఇలా ఒక్క వాజ్‌పేయీ మాత్రమే చెప్పగలరు' అని అశోక్ టాండన్ తన పుస్తకంలో రాశారు.ఆశ్చర్యపోయిన సోని యా"రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై ఏకాభిప్రాయం కోసం వాజ్‌పేయీ కాంగ్రెస్ అగ్రనేతలైన సోనియా గాంధీ, ప్రణబ్? ముఖర్జీ, డాక్టర్ మన్మోహన్ సింగ్‌లతో సమావేశమయ్యారు. ఎన డీఏ తరఫున రాష్ట్రపతి పదవికి అబ్దుల్? కలాం పేరును ప్రతిపా దించారు. దీనితో ఒక్కసారిగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆశ్చర్యానికి గురయ్యారు. "మీ ఎంపిక మమ్మల్ని నిజంగా ఆశ్చర్యపరిచింది. కలాంను వ్యతిరేకించే అవకాశం మాకు లేదు. కానీ చర్చించి నిర్ణయం చెబుతాం" అని అన్నారని అశోక్ టాండన్? తన పుస్తకంలో రాశారు.దీని తర్వాత 2002లో అప్పటికి అధికారంలో ఉన్న నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్



(ఎన్‌డీఏ), కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సహా ప్రతిపక్షాల మద్దతులో అబ్దుల్ కలాం 11వ రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఆయన 2007 వరకు ఆ పదవిలో కొనసాగారు.పార్లమెంట్‌పై దాడి– సోనియా ఫోన్?"2001 డిసెంబర్ 13న పార్లమెంట్?పై ఉగ్రదాడి జరిగింది. ఆ సమయంలో వాజ్?పేయీ తన నివాసంలో ఉండి, తన సహచరులతో కలిసి భద్రతా బలగాల ఆపరేషన్?ను టీవీలో చూస్తున్నారు. అకస్మాత్తుగా ప్రతిపక్ష నేతగా ఉన్న సోనియా గాంధీ నేరుగా వాజ్‌ఎయీకి ఫోన్ చేశారు. 'మీ గురించి నాకు ఆందోళనగా ఉంది. మీరు క్షేమంగా ఉన్నారా అని అడిగారు. అప్పుడు వాజ్‌పేయీ, 'నేను క్షేమంగానే ఉన్నాను. మీరు పార్లమెంట్?లో ఉన్నారేమోనని ఆందోళన చెందాను. మీ జాగ్రత్త మీరు తీసుకోండి' అని సోనియాతో అన్నారు" అని అశోక్ టాండన్ తన పుస్తకంలో ఆనాటి సంగతులను విశదీకరిం చారు.అటల్–అడ్వాణీ బంధం"విధానపరమైన అంశాల్లో అటల్, అడ్వాణీల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ, వారి మధ్యగల వ్యక్తిగత సంబంధాలు మాత్రం ఎప్పుడూ దెబ్బతినలేదు. అడ్వాణీ ఎప్పుడూ వాజ్‌పేయీ 'మా నాయకుడు', 'స్ఫూర్తి ప్రదాత' అని అనేవారు, మరోవైపు వాజ్‌పేయీ, అడ్వాణీని తన 'నమ్మకమైన సహచరుడు'గా పరిగణించేవారు. భారత రాజకీయాల్లో అటల్ బిహారీ వాజ్‌పేయీ, లాల్‌కృష్ణ అడ్వాణీలు పరస్పరం పూర్తి సహకారంతో, సమతుల్యతతో పనిచేశారు. వారు బీజేపీని మహోన్నతంగా తీర్చిదిద్దడమే కాకుండా, పార్టీకి, ప్రభుత్వానికి ఒక కొత్త దిశానిర్దేశం చేశారు" అని అశోక్ టాండన్ పేర్కొన్నారు.కాగా, వాజ్‌పేయీ మూడు సార్లు భారత ప్రధానిగా పనిచేశారు. మొదటిసారి 1996 మే 16 నుంచి జున్? 1 వరకు (13 రోజులు) మాత్రమే ఆయన పీఎంగా ఉన్నారు. రెండోసారి 1998 మార్చి 16 నుంచి 1999 ఏప్రిల్ 26 వరకు (సుమారుగా 13 నెలలు) ప్రధానిగా పనిచేశారు. మూడోసారి 1999–2004 వరకు పూర్తిగా 5ఏళ్ల ప్రధానిగా సేవలు అందించారు. 2018 ఆగస్టు 18న ఆయన పరమపదించారు.ఎల్‌క అడ్వాణీ జనసంఘ్‌లో చేరి, ఆర్ఎస్ఎస్‌లో ఛ్లాలా యాక్టివ్‌గా పనిచేశారు. 1980–96 మధ్య రామమందిర్? ఉద్యమాన్ని ఉద్ధృతంగా నడిపి, బీజేపీ దేశం నలుమూలలా వ్యాపించేలా చేశారు. ఆయన 1998–2004 మధ్య వాజ్?పేయీ ప్రభుత్వంలో కేంద్ర హోం మంత్రిగా పనిచేశారు. 2002–2004 మధ్య డిప్యూటీ ప్రైమ్? మినిస్టర్?గా సేవలు అందించారు. 2009లో బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. కానీ ఆనాటి ఎన్నికల్లో బీజేపీ ఓటమి చవిచూడడంతో ఆయన పీఎం కాలేకపోయారు. 2019 ఆయన యాక్టివ్ పాలిటిక్స్ నుంచి రిటైర్?మెంట్ ప్రకటించారు. 2024లో ఆయనను భారతరత్న పురస్కారం వరించింది.

# ఈశాన్య రాష్ట్రాలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు బంగ్లా హైకమిషనర్‌కు భారత్ సమన్లు


**న్యూఢిల్లీ:**ఈశాన్య రాష్ట్రాలపై బంగ్లాదేశ్ నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్సీపీ) నాయకుడు హస్నాత్ అబ్దుల్లా ఇటీవల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంపై భారత్ చర్యలకు ఉపక్రమించింది. బంగ్లాను అస్థిరపరిస్తే.. సెవన్ సిస్టర్స్(7 ఈశాన్య రాష్ట్రాలు)ను ముక్కలు చేస్తామని బహిరంగంగా హెచ్చరించారు హస్నాత్ అబ్దుల్లా. ఈ విషయమై ఆ దేశ హైకమిషనర్ మహ్మద్ రియాజ్ హమీదుల్లాకు సమన్లు జారీ చేసింది. బంగ్లాదేశ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి బెదిరింపులు వచ్చిన నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించింది ఇండియా. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. బంగ్లాదేశ్‌లో భద్రతా పరిస్థితులు క్షీణించడంపై హమీదుల్లా ముందు ఆందోళన వ్యక్తం చేసింది భారత విదేశాంగ శాఖ. ఢాకాలోని ఇండియన్ ఎంబస్సీపై బంగ్లాదేశీయులు బెదిరింపులకు పాల్పడటాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. బంగ్లాలో ఇటీవల జరిగిన



సంఘటనలకు సంబంధించి ఇండియాపై తప్పుడు కథనాలను పూర్తిగా తిరిస్కరిస్తున్నట్టు స్పష్టం చేసింది. ఈ ఘటనలకు సంబంధించి తాత్కాలిక ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు నిర్వహించకపోవడం లేదా సరైన ఆధారాలను పంచుకోకపోవడం దురదృష్టకరమని భావిస్తూ అసంతృప్తి వ్యక్తం చేసింది.భారత్.. బంగ్లాదేశ్‌తో సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. ఆ దేశంతో శాంతి, స్థిరత్వాన్ని కోరుకుంటున్నామని.. శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని పిలుపునిచ్చినట్టు గుర్తు చేసింది. తాత్కాలిక ప్రభుత్వం తన దౌత్య బాధ్యతలకనుగుణంగా బంగ్లాలోని భారత మిషన్లు, పోస్టుల భద్రతను నిర్ధారించాలని ఆశిస్తున్నట్టు స్పష్టం చేసింది ఇండియా. కాగా.. గతేడాది విద్యార్థుల ఆందోళన తర్వాత బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న షేక్ హసీనా రాజీనామా చేశారు. నాటి నుంచి భారత్– బంగ్లా సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి నాయకులు పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే.. వీటిని ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది భారత్.

# ఢిల్లీలో కాలుష్యం కట్టడిపై ఆంక్షలు వారికి రూ.10వేలు పరిహారం

**ఢిల్లీ :** ఢిల్లీలో పొగమంచు, కాలుష్యం వల్ల గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. వాయ కాలుష్యం కట్టడి కోసం నిర్మాణ పనులపై ఢిల్లీ సర్కార్ ఆంక్షలు విధించింది. అదే సమయంలో ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు రూ.10 వేల పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఢిల్లీ కార్మిక శాఖ మంత్రి కపిల్ మిశ్రా వెల్లడించారు.'గురువారం నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు తమ సిబ్బందిలో 50 శాతం మందికి తప్పనిసరిగా వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యం కల్పించాలి. లేని పక్షంలో ఆయా సంస్థలపై చర్యలు తప్పవు. గత 16 రోజులుగా జీఆర్ఏపీ సేజ్– 3 అమల్లో ఉంది. ఈ పరిమితుల కారణంగా ప్రభావితమైన కార్మికులకు రూ.10వేలు పరిహారం ఇస్తాం. అదేవిధంగా జీఆర్ఏపీ స్టేజ్– 4 అమల్లో ఉన్న రోజులు కూడా కార్మికులకు పరిహారం ఇస్తాం. ఈ ప్రయోజనాలు కేవలం నమోదు చేసుకున్న కార్మికులకు మాత్రమే వర్తిస్తాయి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది' అని కపిల్ మిశ్రా తెలిపారు.ఇక ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్న ఆమ్? ఆద్మీ పార్టీపై కపిల్ మిశ్రా విమర్శలు గుప్పించారు. ఈ సీజన్ వస్తే చాలు వాళ్ల ముఖ్యమంత్రి పారిపోయేవారు. కానీ మా సీఎం రోడ్డుపై ప్రజలతో ఉన్నారు. వారు దీనిని రాజకీయం చేస్తున్నారు. కాలుష్యం ఉండటం మా



తప్పే. ఎందుకంటే 30 ఏళ్ల సమస్యను ఐదు నెలల్లో తొలగించలేం' అని కపిల్ మిశ్రా అన్నారు.పలు విమానాలు రద్దుఇదిలా ఉండగా బుధవారం ఢిల్లీలో గాలి నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) 328 పాయింట్లు నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకటించింది. మంగళవారంతో పోలిస్తే కాస్త మెరుగుదల కనిపించిందని తెలిపింది. ఇదిలా ఉండగా అనేక ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కారణంగా పది విమానాలు రద్దు చేసినట్లు ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ అధికారులు తెలిపారు. అటు చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో కూడా విమానా కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడిందని అధికారులు పేర్కొన్నారు. దట్టమైన పొగమంచు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఢిల్లీ, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో విమాన సేవలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని అన్నారు. ఢిల్లీకి వెళ్లాల్సిన అనేక విమానాలు ఇతర విమానాశ్రయాలకు మళ్లించినట్లు చెప్పారు. ఒకే రోజు పలు విమానాలు రద్దు కావడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం ఏక్యూఐ 101 నుంచి 200 మధ్య ఉంటే గాలి నాణ్యత మోస్తరుగా ఉందని పరిగణిస్తారు. ఏక్యూఐ 201 నుంచి 300 మధ్య ఉంటే గాలి నాణ్యత 'పేలవంగా' ఉందని అర్థం. ఏక్యూఐ 301 నుంచి 400 మధ్య ఉంటే గాలి నాణ్యత 'చాలా పేలవంగా' ఉందని అర్థం. ఒకవేళ ఏక్యూఐ 400 దాటితే, గాలి నాణ్యత 'తీవ్రంగా తగ్గిపోయింది' అని భావిస్తారు. ఏక్యూఐ 450 దాటితే గాలి నాణ్యత అతితీవ్రంగా దెబ్బతిందనే నిర్ధారణకు వస్తారు. 500 లేదా అంతకంటే ఎక్కువ ఏక్యూఐ నమోదైతే చాలా ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యత తగ్గిందని భావిస్తారు.

# గాంధీజీకి బీజేపీ ఏపాటి విలువ ఇస్తుందో స్పష్టమైంది




**పశ్చిమబెంగాల్ :**మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ' పేరును కేంద్ర ప్రభుత్వం 'పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజన' గా మార్చడాన్ని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జి మేనల్లుడు అభిషేక్ బెనర్జి తప్పుపట్టాడు. పేరు మార్చడం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. అప్పట్లో రవీంద్రనాథ్ ఠాగూర్ గాంధీజీకి 'మహాత్మా' అనే బిరుదు ఇచ్చారని, మనకు ఇవ్వలేదని అభిషేక్ వ్యాఖ్యానించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర మార్చడాన్ని బట్టి బీజేపీ మహాత్ముడికి ఇచ్చే విలువ ఏ పాటిదో స్పష్టమవుతున్నదని అన్నారు. కాగా ఇటీవల కేంద్రం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చింది. ఇటీవల జరిగిన క్యాబినెట్ భేటీలో ఆ నిర్ణయానికి ఆమోదముద్ర వేశారు. దీనిపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి.

# ఆర్జీ కర్ హత్యాచారం కేసు కలకత్తా హైకోర్టుకు సుప్రీంకోర్టు బదిలీ

**న్యూఢిల్లీ:** ఆర్జీ కర్ హత్యాచారం కేసును కలకత్తా హైకోర్టుకు సుప్రీంకోర్టు బదిలీ చేసింది. తమ ఆదేశాల అమలును పర్యవేక్షించాలని కోరింది. స్టేటస్ రిపోర్ట్ కాపీని బాధితురాలి తల్లిదండ్రులకు కూడా ఇవ్వాలని పేర్కొంది. గత ఏడాది ఆగస్ట్ 9న పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ప్రభుత్వ ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ లేడీ డాక్టర్‌పై హత్యాచా రం జరిగింది. ఈ దారుణం దేశవ్యాప్త ంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది. బెంగాల్




డాక్టర్లు చాలా కాలం నిరసన చేశారుకాగా, సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. వైద్యుల భద్రత, వారి సమస్యలను పరిష్కరించే సిఫార్సులు రూపొందించడానికి జాతీయ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో తమ ఆదేశాల అమలు కోసం ఈ కేసును కలకత్తా హైకోర్టుకు సుప్రీంకోర్టు ధర్మాసనం బదిలీ చేసింది.మరోవైపు, ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం కేసులో నిందితుడైన సివిల్ వాలంటీర్ సంజయ్ రాయ్‌ను ట్రయల్ కోర్టు దోషిగా నిర్ధారించింది. ఈ ఏడాది జనవరి 20న అతడికి శిక్ష ఖరారు చేసింది. మరణించే వరకు జీవిత ఖైదు విధించింది.

# పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు పోలీసులు అలర్ట్



**గుజరాత్ :** గుజరాత్ లో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. అహ్మదాబాద్ ()లోని పలు పాఠశాలలకు బుధవారం ఉదయం బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు.నగరంలోని మహారాజా అగ్రసేన్ స్కూల్, వేజల్పూర్ జైడస్ స్కూల్, నిర్మాణ్ స్కూల్, డివైన్ స్కూల్, ఆవిష్కర్ స్కూల్, కలోల్ దేవ్ ఇంటర్నేషనల్ సహా ప్రముఖ పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. పాఠశాలల ఆవరణలో పేలుడు పదార్థాలు ఉంచినట్లు బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు. అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యాలు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో పాఠశాలల వద్దకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. విద్యార్థులు, సిబ్బందిని బయటకు పంపి క్షుణ్ణంగా సోదాలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ మేరకు బెదిరింపు మెయిల్స్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీజేపీ నేతలు మిస్సింగ్ డ్రగ్స్ రవాణా కేసులో పోలీసులు అరెస్ట్

**కోల్‌కతా:** ఇద్దరు బీజేపీ నేతలు అదృశ్యమయ్యారు. దీంతో వారి కుటుంబాలు ఆందోళన చెందాయి. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేయడంతో ఆ ఇద్దరు బీజేపీ నేతలను అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బెహార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దిన్‌హాటకు చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు కృష్ణ బర్మాన్, మరో నేత అశుతోష్ రే మంగళవారం అదృశ్యమయ్యారు. పాత రాజకీయ కేసులో విచారణ కోసం కోర్టుకు హాజరైన తర్వాత కనిపించలేదని కృష్ణ బర్మాన్ కుటుంబం తెలిపింది. పోలీసులు వారిని అక్రమంగా నిర్బంధించినట్లు ఆరోపించింది. దీంతో ఇది రాజకీయ వివాదానికి దారి తీసింది.కాగా, ఇద్దరు బీజేపీ నేతల మిస్సింగ్‌పై పోలీసులు బుధవారం క్లారిటీ ఇచ్చారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించి కృష్ణ బర్మాన్, అశుతోష్ రేను అరెస్టు చేసినట్లు తెలిపారు. బంగ్లాదేశ్ సరిహద్దు వైపు స్కూటర్‌పై వెళుతుండగా సీతాయ్‌లోని సాగర్‌డిఘి వంతెన ప్రాంతంలో తనిఖీ చేసినట్లు చెప్పారు. వారి వద్ద లభించిన 55 గ్రాముల యాబా మాత్రలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.మరోవైపు బుధవారం ఉదయం కూచ్ బెహార్‌లోని ఎన్డీపీఎస్ కోర్టులో ఇద్దరు నిందితులను హాజరుపరిచినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. అయితే తమ పార్టీ నేతలను తప్పుడు కేసులో పోలీసులు ఇరికించారని బీజేపీ ఆరోపించింది.

# ఆందోళనకరంగా రూపాయి పతనం

రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుమతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారాణాలకు తోడు అంతర్జీతాయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది. ఇప్పుడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యధేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడింగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గుదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు. సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశా యి. మరోపక్క రూపాయి పతనాన్ని



నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది.ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92-94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500-69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడించారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది.

రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదురి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు.

అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్స్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి.ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్క దేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు.

# వాజ్‌పేయ్‌ను రాష్ట్రపతి చేయాలనుకున్న బిజెపి

**వాజ్‌పేయ్ తిరస్కరణతో వెనక్కి తగ్గిన పార్టీ**

**అశోక్ టండన్ పుస్తకం 'అటల్ సంస్మరణ్'లో ప్రస్తావన**

**న్యూఢిల్లీ,డిసెంబర్17:** రాష్ట్రపతిగా వాజ్‌పేయి, ప్రధానిగా అద్వానీని చేయాలనుకున్నారా..బిజెపి చేసిన ఈ ప్రయత్నం విఫలం అయ్యిందా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వాజ్‌పేయీ మీడియా సలహాదారుగా ఉన్న అశోక్ టండన్ రాసిన పుస్తకం 'అటల్ సంస్మరణ్'లో ఇప్పుడీ విషయాలు చర్చకు వస్తున్నాయి. అయితే వాజ్‌పేయ్ తిరస్కరణతో ఈ వ్యవహారం బయటరకు ర ఆకుండా పోయిందని తెలుస్తోంది. భారత రాష్ట్రపతి అభ్యర్థిగా ఏపీజే అబ్దుల్ కలామ్ పేరును ఎన్నుకోవడానికి ముందు ఆ పదవికి భాజపా అటల్ బిహారీ వాజ్‌పేయీ పేరును ప్రతిపాదించిందట. ఆ సమయంలో వాజ్‌పేయీ మీడియా సలహాదారుగా ఉన్న అశోక్ టండన్ రాసిన పుస్తకం 'అటల్ సంస్మరణ్' లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. వాజ్‌పేయీ పేరును రాష్ట్రపతి పదవికి ప్రతిపాదించి, ప్రధాని స్థానంలో ఆ పార్టీ అగ్రనేత ఎల్.కె.అద్వాణీని ఎన్నుకోవాలని భాజపా సూచనలు చేసినట్లు అశోక్ టండన్ పేర్కొన్నారు. అయితే పార్టీ చేసిన ఈ ప్రతిపాదనను అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ నిరాకరించినట్లు తెలిపారు. ప్రధానిగా ఉన్న తాను రాష్ట్రపతి పదవికి మారడం సరైన చర్య కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారన్నారు. తాను ఎంతటి ప్రజాదరణ పొందిన నాయకుడిని అయినప్పటికీ.. మెజారిటీ ఆధారంగా రాష్ట్రపతి పదవిని పొందలేనని వాజ్‌పేయీ పేర్కొన్నట్లు అశోక్



టండన్ తెలిపారు. రాష్ట్రపతి అభ్యర్థి విషయంలో ఏకాభిప్రాయం కుదిరేలా చర్చలు జరపడానికి ప్రధాన ప్రతిక్షమైన కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీ, మన్మోహన్ సింగ్‌లను ఆయన ఆహ్వానించారన్నారు. అనంతరం రాష్ట్రపతి స్థానానికి ఎన్డీఏ తరఫున ఏపీజే అబ్దుల్ కలామ్‌ను అభ్యర్థిగా ప్రతిపాదిస్తున్నట్లు ప్రకటించారన్నారు. దీనికి కాంగ్రెస్ కూడా మద్దతు తెలపడంతో 2002లో అప్పటి ఎన్డీఏ ప్రభుత్వం, ప్రతిపక్షాల మద్దతుతో అబ్దుల్ కలామ్ భారత రాష్ట్రపతిగా ఎన్నికైనట్లు తెలిపారు.వాజ్‌పేయీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలోని అనేక ఘటనలను అశోక్ టండన్ తన పుస్తకంలో వివరించారు. అటల్-అద్వానీలకు విధానపరమైన అంశాలపై విభేదాలు ఉన్నప్పటికీ.. భారత రాజకీయాల్లో వారి భాగస్వామ్యం, సహకారం సమతుల్యతకు చిహ్నంగా ఉండేదన్నారు. వారి దిశానిర్దేశరలో భాజపా మరింత అభివృద్ధి చెందినట్లు రాసుకొచ్చారు. మొత్తంగా అద్వానీకి అదృష్టం కలసి రాలేదు. వాజ్‌పేయ్ తరవాత పదేళ్లు యూపిఏ పాలన సాగింది. ఆ సమయంలో రెండుసార్లు ఎన్నికల్లో బిజెపి ప్రతిపక్షానికే పరిమతం అయ్యింది. ఆ తరవాత మోడీని ప్రధాని అభ్యర్థిగా ప్రతిపాదించడంతో ఇక అద్వానీకి అవకాశం లేకుండా పోయింది.

# ఆపరేషన్ సిందూర్ వ్యవహారం

**పృథ్వీరాజ్ చౌహాన్ వివాదాస్పద వ్యాఖ్యలు: క్షమాపణలు చెప్పేది లేదని ప్రకటన**



**ముంబై,డిసెంబర్17:** ఆపరేషన్ సిందూర్‌పై మహారాష్ట్ర మాజీ సిఎం పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే తాను క్షమాపణలు చెప్పేది లేదని ఆయన ప్రకటించారు. పహల్గాంలో ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. చవాన్ వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలో తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ క్షమాపణలు చెప్పేది లేదని స్పష్టం చేశారు. పుణెళిలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ గురించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇవికాస్త రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. దీనిపై భాజపా జాతీయ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ మాట్లాడుతూ.. పృథ్వీరాజ్ చవాన్ పాకిస్థాన్ ప్రతినిధిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. విజయ్ దివస్ నాడు మన సాయుధ దళాలను ఉద్దేశపూర్వకంగా దూషించి, వారిని రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. చవాన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీలు ఎందుకు ఖండించలేదని, ఆయనపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సైన్యంపై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మందలించిన విషయాన్ని ప్రస్తావించారు. చవాన్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భాజపా రాజ్యసభ ఎంపీ బ్రిజ్‌లాల్ కూడా చవాన్ వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ ఎప్పుడూ పాక్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ.. భారత్‌ను అవమానిస్తుందని విరుచుకుపడ్డారు. ఇక, భాజపా నేతల ప్రతిస్పందనల క్రమంలో చవాన్ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. 'ఇప్పుడు దీని గురించి నేను ఇంకేమీ చెప్పాలనుకోవడం లేదు. కానీ నేను ఎలాంటి క్షమాపణ చెప్పను.

# మాయ చేస్తోన్న బంగారం...వెండి



**అనూహ్యంగా ధరల్లో భారీ పెరుగుదల**

**న్యూఢిల్లీ,డిసెంబర్17:** బంగారం, వెండి ధరల ర్యాలీ మళ్లీ మొదలైంది. మంగళవారం కాస్తంత తగ్గినట్టు అనిపించిన బంగారం, వెండి ధరలు బుధవారం ట్రేడింగ్ ప్రారంభం కాగానే ఆకాశాన్ని తాకాయి. పేదల బంగారంగా పేరుపడ్డ వెండి ధర వేగంగా పెరగడం చూసి జనాలు హడలిపోతున్నారు. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, బుధవారం ఉదయం 11.00 గంటలకు భారత్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,510కు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఇది రూ.650 అధికం. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.600 మేర పెరిగి 1,23,300కు చేరుకుంది. వెండి ధర మాత్రం సామాన్యులను హడలెత్తించే స్థాయిలో పెరిగింది. ట్రేడింగ్ మొదలైన గంటల వ్యవధిలోనే ఏకంగా రూ.8900 మేర పెరిగి రూ.2,08,000కు చేరుకుంది. చెన్నైలో 24 క్యారెట్ పసిడి (10 గ్రాములు) ధర గరిష్ఠంగా రూ.1,35,280కు చేరుకుంది. హైదరాబాద్, విజయవాడల్లో కూడా ఇదే రేటు కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర చెన్నైలో రూ.1,24,000గా హైదరాబాద్, విజయవాడల్లో రూ.1,23,300గా ఉంది. కిలో వెండి ధర చెన్నైలో అత్యధికంగా రూ.2,22,000కు చేరుకుంది. హైదరాబాద్, విజయవాడల్లో కూడా ధర ఇదే రేంజ్‌లో కొనసాగుతోంది.


# సూర్యకుమార్ ఒక్కడే ఒంటి చేత్తో సిరీస్‌లు గెలిపించగలడు: శివం దూబే కీలక వ్యాఖ్యలు


మరికొన్ని రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ఉండగా టీమిండియాపై ఒత్తిడి పెరుగుతోంది. అందుకు కారణంగా ఇద్దరు స్టార్ బ్యాటర్లు వరుసగా విఫలం కావడమే. ముఖ్యంగా ఓపెనర్ శుభ్‌మన్ గిల్, టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ లను వరుస వైఫల్యాలు వెంటాడుతున్నాయి. ఆల్ రౌండర్ శివమ్ దూబే, ఫామ్ లో లేని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కు మద్దతుగా నిలిచాడు. టీ20 కెప్టెన్ అయిన సూర్యకుమార్ మ్యాచ్ విన్నర్ అని.. అతడు ఒంటరిగా మ్యాచ్ గెలిపించగల బ్యాటర్ అని, సరైన సమయంలో ఫామ్ లోకి వస్తాడని దీమా వ్యక్తం చేశాడు. సూర్యకుమార్ చివరి టీ20 హాఫ్ సెంచరీ అక్టోబర్ 2024లో చేశాడు. ప్రపంచ కప్‌నకు రెండు నెలల కంటే తక్కువ సమయం ఉండటంతో ÷ూఐజపై ఒత్తిడి పెరుగుతోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన నాల్గవ టీ20 మ్యాచ్‌కు కొన్ని గంటల ముందు దూబే మాట్లాడుతూ.. 'సూర్యపై మాకు నమ్మకం ఉంది. అతడు ఒక్కడే 5 మ్యాచ్ లు గెలిపించగలడు. ఫామ్ లో లేకపోతే అతను మంచి ఆటగాడు కాదని అనలేం. ఒంటి చేత్తో భారత్‌కు విజయాలు అందించగల టాలెంట్ అతడి సొంతం' అన్నాడు. 'అతను అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడు. అతడి గణాంకాలు చూస్తే మీకే తెలుస్తుంది. అవును, ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ పరుగులు బ్యాట్ నుంచి పరుగులు రావడం లేదు. కానీ సరైన సమయంలో అతను ఫామ్ లోకి వస్తాడు. ఏ క్షణంలోనైనా బిగ్ ఇన్నింగ్స్ ఆడగలడు. సూర్య ఓ యోధుడు. అతను పరుగులు చేసినా చేయకపోయినా, మంచి ఆటగాడు. ఎల్లప్పుడూ జట్టు కోసం ఏదైనా చేయాలనుకుంటాడు. అతను చాలా దూకుడుగా ఆడే బ్యాటర్, ఇంకా చెప్పాలంటే 360 డిగ్రీల బ్యాట్స్ మన్' అని శివం దూబే అన్నాడు. వైస్ కెప్టెన్ శుభమన్ గిల్ కూడా ఫామ్ లో లేడు, కానీ అతడు సైతం బెస్ట్ ఓపెనర్, బెస్ట్ బ్యాటర్ అని శివం దూబే అతనిపై కూడా నమ్మకం ఉంచాడు. 'శుభమన్ గిల్ ఒక మంచి ఆటగాడు. ఫామ్ ఉన్నా, లేకపోయినా అతని సగటు, స్ట్రైక్ రేట్ బాగుంటాయి. గత కొన్నేళ్లుగా గిల్ భారతదేశం కోసం మంచి ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు. ఏ ప్లేయర్ కైనా ఆటలో హెచ్చు తగ్గులు సహజం. కానీ అతను భారతదేశపు అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడన్నది వాస్తవం' అన్నాడు. దక్షిణాఫ్రికా చేతిలో టెస్ట్ సిరీస్ ఓడినా, వన్డే సిరీస్ నెగ్గి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ప్రస్తుతం జరుగుతున్న టీ20 సిరీస్ లో 2-1తో టీమిండియా ఆధిక్యంలో ఉంది. నేడు లక్నో వేదికగా నాలుగో టీ20లో ఇరు జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ భారత్ నెగ్గితే సూర్య సేన సిరీస్ సొంతం చేసుకుంటుంది.



# శతక్కొట్టిన అలెక్స్ క్యారీ..

ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా పూర్తి ఆధిపత్యం చెలాయిస్తుంది. ఇప్పటికే వరుసగా రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లో గెలిచి 2-0తో ఆధిక్యంలో నిలిచిన ఆసీస్.. అడిలైడ్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ శుభారంభం అందుకుంది. అలెక్స్ క్యారీ(143 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 106) సెంచరీతో చెలరేగడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 83 ఓవర్లలో 8 వికెట్లకు 326 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా(126 బంతుల్లో 10 ఫోర్లతో 82) హాఫ్ సెంచరీతో రాణించాడు. క్రీజులో మిచెల్ స్టార్క్(33 బ్యాటింగ్)తో పాటు నాథన్ లయన్(0 బ్యాటింగ్) ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(3/29) మూడు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్, విల్ జాక్స్ రెండేసి వికెట్లు పడగొట్టారు. జోష్ టంగ్‌కు ఓ వికెట్ దక్కింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు ఆశించిన శుభారంభం దక్కలేదు. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో జేక్ వెధరాల్డ్(18) ఔటవ్వగా.. ఆ మరుసటి ఓవర్‌లోనే డేంజరస్ ట్రావిస్ హెడ్(10)ను బ్రైడన్ కార్స్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో మార్నస్ లబుషేన్, ఉస్మాన్ ఖావాజా ఆచితూచి ఆడి మరో వికెట్ పడకుండా తొలి సెషన్‌ను ముగించారు. దాంతో ఆసీస్ 94/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ తొలి ఓవర్‌లోనే మార్నస్ లబుషేన్(19)ను ఆర్చర్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. అదే ఓవర్ మూడో బంతికి కామెరూన్ గ్రీన్(0) డకౌట్ చేశాడు. ఐపీఎల్‌లో రికార్డ్ ధర పలికిన గ్రీన్.. మరుసటి రోజే తీవ్రంగా నిరాశపర్చాడు. అలెక్స్ క్యారీతో కలిసి ఉస్మాన్ ఖవాజా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. 81 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సెంచరీ దిశగా సాగిన అతన్ని విల్ జాక్స్ పెవిలియన్ చేర్చాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 91 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన అలెక్స్ క్యారీ, జోష్ ఇంగ్లిస్ మరో వికెట్ పడకుండా రెండో సెషన్‌ను ముగించారు. దాంతో ఆసీస్ 194/5 స్కోర్ వద్ద టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లో మరింత సాధికారికంగా బ్యాటింగ్ చేసి ఈ జోడీ వేగంగా పరుగులు చేసింది. హాఫ్ సెంచరీ దిశగా సాగిన జోష్ ఇంగ్లిస్‌ను టంగ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ ప్యాట్ కమిన్స్(13) తీవ్రంగా నిరాశపర్చాడు. మిచెల్ స్టార్క్ సాయంతో అలెక్స్ క్యారీ 135 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు.





# పాకిస్థాన్‌కు వరుసగా దెబ్బ మీద దెబ్బలు

ఏడాది పాకిస్థాన్‌కు వరుసగా దెబ్బ మీద దెబ్బ తగులుతున్నాయి. పెహల్గామ్ ఘటన తర్వాత ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌ని భారత్ వణికించింది. అదే రీతిలో అటు మహిళలు, పురుషుల క్రికెట్‌లో కూడా పాకిస్థాన్‌పై టీమ్‌ఇండియా ఆధిపత్యం చలాయించింది. ఇప్పుడు మరోసారి పాకిస్థాన్‌కు మరో గట్టి దెబ్బ తగిలింది. అది బీసీసీఐ నిర్వహించే ఐపీఎల్ రూపంలో. మంగళవారం అనగా డిసెంబరు 16న జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలం ఇప్పుడు పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్-ఎల్)ను చిక్కుల్లోకి నెట్టేసింది. వచ్చే ఏడాది ఒకే సమయంలో అనగా మార్చి 2026లో ఈ రెండు లీగ్‌లు ప్రారంభం కానున్నాయి. అయితే గతంలో పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ప్రాతినిధ్యం వహించిన 11 మంది విదేశీ ఆటగాళ్లను ఇప్పుడు ఐపీఎల్ ఎగరేసుకుపోయింది. దీని ఫలితంగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు సుమారు రూ.27.3 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ వేదికగా జరుగుతోన్న సూపర్ లీగ్‌లోని వివిధ జట్ల తరఫున ఆడుతున్న 11 మంది కీలక ఆటగాళ్లను ఐపీఎల్ యాజమాన్యాలు నిన్న జరిగిన వేలంలో భారీ ధరలకు దక్కించుకున్నాయి. ఇందులో 10 మందిని వేలంలో కొనగా, మిచెల్ ఓవెన్‌ను పంజాబ్ కింగ్స్ ముందే రిటైన్ చేసుకుంది.

# సీఎస్‌కే ఘోర తప్పిదం చేసింది

**● మాజీ కెప్టెన్, తమిళనాడు క్రికెటర్ క్రిష్ శ్రీకాంత్**

ఐపీఎల్ 2026 మినీ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) ఘోర తప్పిదం చేసిందని మాజీ కెప్టెన్, తమిళనాడు క్రికెటర్ క్రిష్ శ్రీకాంత్ అన్నాడు. డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ అయిన ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తీసుకోకపోవడమే సీఎస్‌కే చేసిన అతిపెద్ద తప్పిదమని అభిప్రాయపడ్డాడు. మంగళవారం అబుదాబి వేదికగా జరిగిన మినీ వేలంలో రూ.43.40 కోట్ల భారీ పర్స్ మనీతో బరిలోకి దిగిన సీఎస్‌కే 9 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసింది. అనామక ఆటగా÷-ల్లైన ప్రశాంత్ వీర్, కార్తీక్ శర్మలను రూ.14.20 కోట్ల చొప్పున కొనుగోలు చేసిన సీఎస్‌కే.. రాహుల్ చాహర్‌ను రూ.5.2 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అకీల్ హోస్సేన్‌ను రూ.2 కోట్లకు కొన్న సీఎస్‌కే.. మాథ్యూ షార్ట్ (రూ.1.5 కోట్లు), సర్ఫరాజ్ ఖాన్(రూ.75 లక్షలు)లను తీసుకుంది. ముస్తాఫిజుర్ రెహ్మాన్ కోసం సీఎస్‌కే బాగానే ప్రయత్నించింది. రూ.9 కోట్ల వరకు బిడ్ వేసి వెనకడుగు వేసింది. దాంతో కేకేఆర్ రూ.9.20 కోట్లకు ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను చేజిక్కించుకుంది. అయితే ఈ నిర్ణయాన్ని క్రిష్ శ్రీకాంత్ తప్పుబట్టాడు. మతీష పతీరణను వదిలేసిన నేపథ్యంలో ముస్తాఫిజుర్‌ను కొనుగోలు చేయాల్సిందని శ్రీకాంత్ అభిప్రాయపడ్డాడు. అతని కోసం రూ.15 కోట్లు ఖర్చు చేసినా ఏం అయ్యేది కాదని తెలిపాడు. తుది జట్టులో లేని ఆటగాడి కోసం రూ.14.20 కోట్లు ఎందుకు ఖర్చు పెట్టారని అసహనం వ్యక్తం చేశాడు. 'ముస్తాఫిజుర్‌ను కొనుగోలు చేయకుండా సీఎస్‌కే తప్పిదం చేసింది. పతిరణను వదిలేసినప్పుడు ముస్తాఫిజుర్‌ను కొనుగోలు చేయాల్సింది. రూ.12, రూ.15 కోట్లకు వెళ్లినా బిడ్ వేయాల్సింది. అతనిలాంటి బౌలర్ సీఎస్‌కే చాలా అవసరం. వారికి ముస్తాఫిజుర్ లాంటి డెత్ బౌలర్ లేడు. భారీ ధరకు కొనుగోలు చేసిన కార్తీక్ శర్మ, ప్రశాంత్ వీర్‌లో ఒకరు మాత్రమే తుది జట్టులో ఆడుతారు. అకీల్ హుస్సేన్‌ను తుది జట్టులో ఆడించాలి. అతను జడేజా తరహాలో బౌలింగ్ చేయగలడు. పవర్ ప్లేలో కూడా బౌలింగ్ చేయగలడు. నూర్ అహ్మద్‌పైనే పూర్తిగా ఆధారపడలేం. కాబట్టి అకిల్ హుస్సేన్‌ను తుది జట్టులో ఆడించాలి. ప్రశాంత్ వీర్ ఎలా బౌలింగ్ చేస్తాడో మనకు ఇంకా తెలియదు. ప్రస్తుతం సీఎస్‌కే కుర్రాళ్ల వైపు వెళ్తోంది.

# గుజరాత్ టైటాన్స్ పూర్తి జట్టు ఇదే



రేసన్ హోల్డర్ (రూ.7 కోట్లు), అశోక్ శర్మ (రూ.90 లక్షలు),టామ్ బాంటన్ (రూ.2 కోట్లు), పృథ్వీరాజ్ యర్రా (రూ.30 లక్షలు), ల్యూక్ వుడ్ (రూ.75 లక్షలు). రిటెన్షన్స్: అనుజ్ రావత్, ÷-లగెన్ ఫిలిప్స్, గుర్నూర్ సింగ్ బ్రార్, ఇషాంత్ శర్మ, జయంత్ యాదవ్, జోస్ బట్లర్, కగిసో రబాడ, కుమార్ కుశాగ్రా, మానవ్ సుతార్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ అర్షద్ ఖాన్, నిశాంత్ సింధు, ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిశోర్, రాహుల్ తెవాతియా, రషీద్ ఖాన్, సాయి సుదర్శన్, షారుక్ ఖాన్, శుభ్‌మన్ గిల్, వాషింగ్టన్ సుందర్.పంజాబ్ కింగ్స్ పూర్తి జట్టు ఇదేసూపర్ కునెలి (రూ.3 కోట్లు), బెన్ ద్వార్షుయిస్ (రూ.4.4 కోట్లు),ప్రవీణ్ దూబె (రూ.30 లక్షలు). రిటెన్షన్స్: అర్ష్‌దీప్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, హర్నూర్ పన్ను, హర్‌ప్రీత్ బ్రార్, లాకీ ఫెర్గూసన్, మార్కో యాన్సెన్, మార్కస్ స్టొయినిస్, మిచ్ ఓవెన్, ముషీర్ ఖాన్, నేహాల్ వధేరా, ప్రభ్‌సిమ్రన్ సింగ్, ప్రియాంశ్ ఆర్య, పైలా అవినాష్, శశాంక్ సింగ్, శ్రేయస్ అయ్యర్, సూర్యాంశ్ షెడ్గే, విష్ణు వినోద్, వైశాక్ విజయ్‌కుమార్, జేవియర్ బార్ట్‌లెట్, యశ్ ఠాకూర్, యుజ్వేంద్ర చాహల్.సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు ఇదేలియామ్ లివింగ్‌స్టోన్ (రూ.13 కోట్లు), సలీల్ అరోరా (రూ.1.5 కోట్లు), శివంగ్ కుమార్ (రూ.30 లక్షలు), సాకిబ్ హుస్సేన్ (రూ.30 లక్షలు), ఓంకార్ తర్మలే (రూ.30 లక్షలు), అమిత్ కుమార్ (రూ.30 లక్షలు), ప్రఫులే హింగే (రూ.30 లక్షలు), క్రెయిన్స్ (రూ.30 లక్షలు), శివమ్ మావి (రూ.75 లక్షలు). రిటెన్షన్స్: అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, బ్రైడన్ కార్స్, ఎషాన్ మలింగ, హర్ష్ దూబె, హర్షల్ పటేల్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, జయ్‌దేవ్ ఉనద్కత్, కమిందు మెండిస్, నితీశ్ కుమార్ రెడ్డి, పాట్ కమిన్స్, స్మరన్ రవిచంద్రన్, ట్రావిస్ హెడ్, జిషన్ అన్సారీ. ÷ూజస్థాన్ రాయల్స్ పూర్తి జట్టు ఇదేవి బిష్ణోయ్ (రూ.7.4 కోట్లు), ఆడమ్ మిల్నే (రూ.2.4 కోట్లు), సుశాంత్ మిశ్రా (రూ.90 లక్షలు), విఘ్నేష్ పుతుర్ (రూ.30 లక్షలు), యశ్ రాజ్ పుంజా (రూ.30 లక్షలు), రవి సింగ్ (రూ. 95 లక్షలు), అమన్ రావు (రూ.30 లక్షలు), బ్రిజేష్ శర్మ (రూ.30 లక్షలు), కుల్‌దీప్ సేన్ (రూ.75 లక్షలు). రిటెన్షన్‌లు: ధ్రువ్ జురెల్, డొనావన్ ఫెరీరా (ట్రేడ్), జోఫ్రా ఆర్చర్, క్వేనా మఫాకా, లువాన్ డ్రే ప్రిటోరియస్, నాంద్రీ బర్గర్, రవీంద్ర జడేజా (ట్రేడ్), రియాన్ పరాగ్, సామ్ కరన్ (ట్రేడ్), సందీప్ శర్మ, షిమ్రోన్ హెట్‌మయర్, శుభమ్ దూబె, తుషార్ దేశ్‌పాండే, వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్, యుధ్వీర్ చరక్. ÷ూయల్ ఛాలెంజర్స్ బెంగళూరువెంకటేశ్ అయ్యర్ (రూ.7 కోట్లు), జాకబ్ డఫీ (రూ.2 కోట్లు),సాత్విక్ దేస్వాల్ (రూ.30 లక్షలు), మంగేశ్ యాదవ్ (రూ.5.2 కోట్లు), జోర్డాన్ కాక్స్ (రూ.75 లక్షలు), విక్కీ ఓస్ట్వాల్ (రూ.30 లక్షలు), విహాన్ మల్హోత్రా (రూ.30 లక్షలు), కాన్షిక్ చౌహాన్ (రూ.30 లక్షలు). రిటెన్షన్స్: అభినందన్ సింగ్, భువనేశ్వర్ కుమార్, దేవ్‌దత్ పడిక్కల్, జాకబ్ బెతెల్, జితేశ్ శర్మ, జోష్ హేజిల్‌వుడ్, కృనాల్ పాండ్య, నువాన్ తుషార, ఫిల్ సాల్ట్, రజత్ పాటిదార్, రసిఖ్ దార్ సలామ్ , రొమారియో షెఫర్డ్, సుయాశ్ శర్మ, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, విరాట్ కోహ్లీ, యశ్ దయాళ్.ముంబయి ఇండియన్స్ పూర్తి జట్టు ఇదేక్వింటన్ డికాక్ (రూ.కోటి), డానిష్ మలేవార్ (రూ.30 లక్షలు), మహ్మద్ ఇజార్ (రూ. 30 లక్షలు), అథర్వ అంకోలేకర్ (రూ. 30 లక్షలు), మయాంక్ రావత్ (రూ. 30 లక్షలు). రిటెన్షన్స్: అల్లా ఘజన్‌ఫర్, అశ్వనీ కుమార్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, హార్దిక్ పాండ్య, జస్‌ప్రీత్ బుమ్రా, మయాంక్ మార్కండే (ట్రేడ్), మిచెల్ శాంట్నర్, నమన్ ధీర్, రఘు శర్మ, రాజ్ అంగద్ బావా, రాబిన్ మింజ్, రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్‌టన్, శార్దూల్ ఠాకూర్ (ట్రేడ్), షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (ట్రేడ్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, విల్ జాక్స్.దిల్లీ క్యాపిటల్స్ పూర్తి జట్టు ఇద్దే÷న్ డకెట్ (రూ.2 కోట్లు), డేవిడ్ మిల్లర్ (రూ.2 కోట్లు), అకిబ్ నబీ (రూ.8.4 కోట్లు), పాథుమ్ నిశాంక (రూ.5 కోట్లు), లుంగి ఎంగిడి (రూ.2 కోట్లు), పృథ్వీ షా (రూ.75 లక్షలు), సాహిల్ పరేఖ్ (రూ.30 లక్షలు), కైల్ జేమిసన్ (రూ.2 కోట్లు). రిటెన్షన్స్: అభిషేక్ పోరెల్, అజయ్ మండల్, అశుతోష్ శర్మ, అక్షర్ పటేల్, దుష్మంత చమీర, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, కుల్‌దీప్ యాదవ్, మాధవ్ తివారీ, మిచెల్ స్టార్క్, ముకేశ్ కుమార్, నితీష్ రాణా (ట్రేడ్), సమీర్ రిజ్వీ, టి. నటరాజన్, త్రిపురణ విజయ్, ట్రిస్టన్ స్టబ్స్, విప్రాజ్ నిగమ్.కోల్‌కతా నైట్‌రైడర్స్ పూర్తి జట్టు ఇదేకామెరూన్ గ్రీన్ (రూ. 25.20 కోట్లు), ఫిన్ అలెన్ (రూ. 2 కోట్లు), తేజస్వి సింగ్ (రూ. 3 కోట్లు), మతీశ పతిరన (రూ.18 కోట్లు), ముస్తాఫిజుర్ రెహ్మాన్ (రూ. 9.2 కోట్లు), టిమ్ సీఫెర్ట్ (రూ. 1.5 కోట్లు), ప్రశాంత్ సోలంకి (రూ. 30 లక్షలు), కార్తీక్ త్యాగి (రూ. 30 లక్షలు), రాహుల్ త్రిపాఠి (రూ. 75 లక్షలు), సార్థక్ రంజన్ (రూ. 30 లక్షలు), దక్ష్ కమ్రా (రూ. 30 లక్షలు), రచిన్ రవీంద్ర (రూ. 2 కోట్లు), ఆకాశ్ దీప్ (రూ. 1 కోటి).రిటెన్షన్స్: అజింక్య రహానె, అంగ్‌క్రిష్ రఘువంశీ, అనుకుల్ రాయ్, హర్షిత్ రాణా, మనీష్ పాండే, రమణ్‌దీప్ సింగ్, రింకు సింగ్, రోవ్‌మన్ పావెల్, సునీల్ నరైన్, ఉమ్రాన్ మాలిక్, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి.లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పూర్తి జట్టు ఇదే ÷ఎకుల్ చౌదరి (రూ.2.6 కోట్లు), వానిందు హసరంగా (రూ.2 కోట్లు), అన్రిచ్ నోకియా (రూ.2 కోట్లు), నమన్ తివారీ (రూ.కోటి), అక్షత్ రఘువంశీ (రూ.2.2 కోట్లు), జోష్ ఇంగ్లిస్ (రూ.8.6 కోట్లు). రిటెన్షన్స్: అబ్దుల్ సమద్, ఐడెన్ మార్‌క్రమ్, ఆకాశ్ సింగ్, అర్జున్ టెండూల్కర్ (ట్రేడ్), అర్షిన్ కులకర్ణి, అవేశ్ ఖాన్, ఆయుష్ బదోని, దిగ్వేష్ రాఠీ, హిమ్మత్ సింగ్, మణిమారన్ సిద్ధార్థ్, మాథ్యూ బ్రీట్జ్కే, మయాంక్ యాదవ్, మహ్మద్ షమీ (ట్రేడ్), మిచెల్ మార్ష్, మోసిన్ ఖాన్, నికోలస్ పూరన్, ప్రిన్స్ యాదవ్, రిషభ్ పంత్, షాబాజ్ అహ్మద్.చెన్నై సూపర్ కింగ్స్ పూర్తి జట్టు ఇదే ÷ూర్తీక్ శర్మ (రూ. 14.20 కోట్లు), ప్రశాంత్ వీర్ (రూ.14.20 కోట్లు), అకీల్ హోసేన్ (రూ.2 కోట్లు), మాథ్యూ షార్ట్ (రూ.1.5 కోట్లు), అమన్ ఖాన్ (రూ.40 లక్షలు), సర్ఫరాజ్ ఖాన్ (రూ.7 5 లక్షలు), మాట్ హెన్రీ (రూ.2 కోట్లు), రాహు ల్ చాహర్ (రూ.5.2 కోట్లు), జాక్ ఎడ్వర్డ్స్ (రూ.3 కోట్లు), జాక్ ఫౌల్క్స్ (రూ.75 లక్షలు). రిటెన్షన్స్: అన్షు ల్ కాంబోజ్, గుర్జప్నీత్ సింగ్, జేమీ ఓవర్టన్, ఎంఎస్ ధోనీ, ముకేష్ చౌదరి, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్, రామకృష్ణ ఘోష్, సంజు శాంసన్ (ట్రేడ్), రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబె, శ్రేయస్ గోపాల్, ఖలీల్ అహ్మద్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్, ఉర్విల్ పటేల్.



# మరో హిందీ మూవీలో తమన్నా

తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. బిగ్ బ్జడెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.

# బాస్టియన్ రెస్టారెంట్‌పై కేసు

## హైకోర్టును ఆశ్రయించిన నటి శిల్పాశెట్టి

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. అయితే రెస్టారెంట్‌పై కేసు నమోదు చేయడంపై శిల్పశెట్టి తీవ్రంగా స్పందించింది. ఈ రెస్టారెంట్‌పై వచ్చిన వార్తలను శిల్పా శెట్టి ఖండిస్తూ.. బుధవారం సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. తమపై తమ రెస్టారెంట్‌పై వస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవని. కొందరూ కావాలనే తమ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఈ వివాదానికి క్రిమినల్ రంగు పూస్తున్నారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ ఇప్పటికే తాము హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశాము. ప్రస్తుతం ఈ విషయం కోర్టు పరిధిలో ఉన్నందున మీడియా సంస్థలు సంయమనం పాటించాలని ఆమె కోరారు. తాము దర్యాప్తుకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నామని, దేశ న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని' శిల్పా శెట్టి పేర్కొన్నారు. బిజినెస్‌మెన్ రంజిత్ బింద్రా స్థాపించిన 'బాస్టియన్ హాస్పిటాలిటీ'లో 2019లో పెట్టుబడి పెట్టిన శిల్పా శెట్టికి ఇందులో 50 శాతం




భాగస్వామ్యం ఉంది. బెంగళూరులో అత్యంత ఖరీదైన పబ్‌లలో ఒకటిగా పేరొందిన బాస్టియన్, ఇప్పుడు వరుస వివాదాలతో వార్తల్లో నిలిచింది.

# వారణాసి సెట్స్‌కు వస్తా...




## • రాజమౌళితో హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్

'వారణాసి' మూవీ సెట్‌కు వచ్చి షూటింగ్ చూడవచ్చా? అని హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్ మన తెలుగు దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళిని కోరారు. కామెరూన్ దర్శకత్వంలో రూపొందిన విజువల్ వండర్ 'అవతార్'. ఇప్పటికే రెండు భాగాలు వచ్చిన ఈ మూవీ ఇప్పుడు ముచ్చటగా మూడో భాగం 'అవతార్: ఫైర్ అండ్ యాష్'డిసెంబరు 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'అవతార్' టీమ్ భారత్‌లో వినూత్నంగా ప్రచారానికి తెర తీసింది. దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సహా కొంత మంది సినీ ప్రముఖులకు 'అవతార్ 3'ని చూపించారు. అనంతరం జేమ్స్ కామెరూన్, రాజమౌళి వీడియో కాల్ ద్వారా మాట్లాడుకున్నారు. సినిమా మేకింగ్, పాత్రల తీరు తెన్నుల గురించి ఒకరితోనొకరు చర్చించుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ విడుదల చేసింది. ఈ సందర్భంగా 'వారణాసి' మూవీ ప్రస్తుత పరిస్థితి గురించి రాజమౌళిని కామెరూన్ అడిగి తెలుసుకున్నారు. ఏడాదిగా షూటింగ్ జరుగుతోందని, మరో ఏడెనిమిది నెలల పాటు షూటింగ్ ఉందని రాజమౌళి వివరించారు. 'వారణాసి' షూటింగ్, సెట్స్ చూడాలని ఉందన్న కామెరూన్.. 'వచ్చి చూడవచ్చా' అని అడిగారు. ఈ మాటతో రాజమౌళి తెగ సంబరపడిపోయారు. 'మీరు రావడం ఎంతో సంతోషకరమైన విషయం. మా 'వారణాసి' టీమ్ మాత్రమే కాదు. మొత్తం సినిమా ఇండస్ట్రీ థ్రిల్ అవుతుంది' అని రాజమౌళి అనగా, 'పులులతో ఏదైనా షూట్ ప్లాన్ చేస్తుంటే చెప్పు' అని కామెరూన్ సరదాగా అనడంతో నవ్వులు వెల్లివిరిశాయి. సెకండ్ యూనిట్‌కైనా కెమెరా పట్టుకుని తాను కొన్ని సీన్స్ తీస్తానని కామెరూన్ చెప్పడం గమనార్హం. ఈ సందర్భంగా ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ.. 'అందరి కంటే ముందు 'అవతార్: ఫైర్ అండ్ యాష్' చూడటం నిజంగా ఎంతో సంతోషంగా ఉంది. మూవీలో సీక్వెన్స్, విజువల్స్, పాత్రలు తీర్చిదిద్దిన విధానానికి హ్యాట్సాఫ్. మూవీ చూస్తున్నప్పుడు థియేటర్‌లో చిన్న పిల్లాడిలా అయిపోయాను. బయటకు వచ్చాక కూడా అవే ఆలోచనలు వెంటాడాయి. ముఖ్యంగా కథానాయకుడు జేక్ నైతికంగా డైలమాలో పడే సన్నివేశాలు, అతడు తీసుకునే నిర్ణయాలు ఇందులో మరింత అద్భుతంగా చూపించారు. ఇంతకు మించి ఎక్కువ మాట్లాడితే స్పాయిలర్ అవుతుంది. అవతార్ ఫ్రాంఛైజీ వెండితెరకు ఒక బెంచ్ మార్క్ అని కొనియాడారు.




# యువదర్శకుడు కెకె కన్నుమూత


టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. యువ దర్శకుడు కిరణ్ కుమార్ (కేకే) బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. ఆయన మృతితో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కిరణ్ కుమార్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కేజేక్యూ: కింగ్.. జాకీ.. క్వీన్' చిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. తన కలల ప్రాజెక్ట్ థియేటర్లలోకి రావడానికి ముందే దర్శకుడు మరణించడం చిత్ర బృందాన్ని మరియు అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కిరణ్ కుమార్ 2010లో కింగ్ నాగార్జున హీరోగా తెరకెక్కిన 'కేడి' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీక్రి పరిచయమయ్యారు. ఆ సినిమా అప్పట్లో స్టైలిష్ మేకింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. నాగార్జున లాంటి పెద్ద హీరో తనకు అవకాశం ఇవ్వడం వల్లే తాను దర్శకుడిగా ఎదగగలిగానని కిరణ్ కుమార్ ఎప్పుడూ కృతజ్ఞతతో ఉండేవారు. ఇండస్ట్రీలో ఆయనను అందరూ 'కేకే' అని ఆప్యాయంగా పిలుచుకునేవారు.

# రొమ్ము క్యాన్సర్ మహిళలకు ఆపేరేషన్లు

## • సోనూసూద్ మరో బృహత్తర కార్యక్రమం



ఇప్పటికే ఎంతోమందికి సాయం చేసి సోనూసూద్ రియల్ లైఫ్ హీరో అనిపించుకున్నారు. ఆపదలో, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తున్నారు. తాజాగా మరోసారి ఆయన తన మంచి మనసును చాటుకున్నారు. తన ఫౌండేషన్ ద్వారా దేశంలో ఉన్న 500 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్ చికిత్స చేయించినట్లు వెల్లడించారు. దేశంలోని మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంపై మరింత దృష్టిసారించినట్లు తెలిపారు. మొత్తం 500కి పైగా శస్త్రచికిత్సలు జరిగాయి. 500 మంది మహిళలను మేం కాపాడగలిగాం. వారంతా కొత్త జీవితాన్ని పొందారు. వారి కుటుంబాల్లో ఆనందం నింపినందుకు నేనెంతో సంతోషంగా ఉన్నాను. సమష్టి కృషి ద్వారా మాత్రమే ఇలాంటి గొప్ప పనులు జరుగుతాయని సోనూసూద్ తెలిపారు. వైద్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో తానెప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. సోనూసూద్ గొప్ప మనసు చాటుకోవడం ఇదే తొలిసారి కాదు. కరోనా సమయం నుంచి ఆయన తరచూ ఇలాంటి పనులు చేస్తూనే ఉన్నారు. సినిమాల్లో విలన్ పాత్రల్లో నటించిన ఆయన లాక్‌డౌన్ కాలంలో వలస కూలీలను తన సొంత ఖర్చులతో సొంతూళ్లకు పంపించడం ద్వారా రియల్ హీరోగా జనం హృదయాల్లో చోటు దక్కించుకున్నారు.




# ఓటిటిలో ఆకట్టుకుంటున్న కాంత

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కాంత . సెల్వమణి సెల్వరాజ్ డైరెక్షన్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 14న విడుదలైంది. తమిళంలో కాంత చిత్రానికి సాలిడ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తన ప్రభావాన్ని చూపించడంలో విఫలమైంది. తెలుగులో మాత్రం ఈ చిత్రాన్ని బోరింగ్‌గా ఫీలయ్యారు. ఈ మూవీ ఓటీటీలో మంచి రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇటీవలే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో పలు ప్రధాన భాషల్లో విడుదలైంది కాంత. తాజా అప్‌డేట్ ప్రకారం కాంత చిత్రానికి ఓపెనింగ్ వీకెండ్‌లో 1.1 మిలియన్ వ్యూస్‌తో అద్భుతమైన స్పందన వచ్చింది. ఓటీటీలో విడుదలైన ఫస్ట్ వీకెండ్‌లో 1 మిలియన్ వ్యూస్ అధిగమించిన 17వ కోలీవుడ్ సినిమాగా కూడా నిలిచింది కాంత. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. సముద్రఖని, రానా కీలక పాత్రల్లో నటించారు.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com